


RNI : APBIL/2023/86665



# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 82 | మంగళవారం 22 - 4 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 82 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 22 TUESDAY APRIAL 2025 PAGES : 8 Rs :2-00

## తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ హైకోర్టుల నుంచి ముగ్గురు న్యాయమూర్తుల బదిలీ

- సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సుల మేరకు ఉత్తర్వులు జారీ
- తెలంగాణ నుంచి జస్టిస్ సురేందర్ మద్రాస్ హైకోర్టుకు, జస్టిస్ శ్రీసుధ కర్ణాటక హైకోర్టుకు బదిలీ
- ఆంధ్రప్రదేశ్ నుంచి జస్టిస్ మన్మథరావు కర్ణాటక హైకోర్టుకు బదిలీ
- అధికారికంగా ఖరారైన న్యాయమూర్తుల బదిలీలు



న్యూఢిల్లీ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల హైకోర్టులలో పనిచేస్తున్న ముగ్గురు న్యాయమూర్తుల బదిలీ జరిగింది. సుప్రీంకోర్టు కొలీజియం చేసిన సిఫార్సుల ఆధారంగా ఈ బదిలీలను ఖరారు చేస్తూ కేంద్ర ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ బదిలీల ప్రకారం, తెలంగాణ నుంచి ఇద్దరు, ఆంధ్రప్రదేశ్ నుంచి ఒక న్యాయమూర్తి ఇతర రాష్ట్రాల హైకోర్టులకు బదిలీ అయ్యారు.తెలంగాణ హైకోర్టులో సేవలందిస్తున్న న్యాయమూర్తులలో జస్టిస్ కె. సురేందర్‌ను మద్రాస్ హైకోర్టుకు బదిలీ చేశారు. మరో న్యాయమూర్తి జస్టిస్ పి. శ్రీసుధను కర్ణాటక హైకోర్టుకు బదిలీ చేస్తూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అదేవిధంగా, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ కె. మన్మథరావును కూడా కర్ణాటక హైకోర్టుకు బదిలీ చేశారు. ఈ బదిలీలకు సంబంధించి సుప్రీంకోర్టు కొలీజియం గతంలో సిఫార్సులు చేసింది. తాజాగా అధికారిక ఉత్తర్వులు వెలువడటంతో ఈ ప్రక్రియ పూర్తయింది. బదిలీ అయిన న్యాయమూర్తులు త్వరలో తమ కొత్త బాధ్యతలను స్వీకరించే అవకాశం ఉంది.కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తులు హేమంత్ చందన్ గౌడ్‌ను మద్రాస్ హైకోర్టుకు, కృష్ణన్ నటరాజన్‌ను కేరళకు, సంజయ్ గౌడ్‌ను గుజరాత్‌కు, దీక్షిత్ శ్రీకృష్ణ శ్రీపాద్‌ను ఒడిశా హైకోర్టుకు బదిలీ చేశారు.

## పోప్ ఫ్రాన్సిస్ మృతి పట్ల చంద్రబాబు, నారా లోకేశ్ స్పందన



అమరావతి: క్యాథలిక్‌ల అత్యున్నత మత గురువు పోప్ ఫ్రాన్సిస్ మరణం పట్ల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తన వినయం, కరుణ, శాంతి సందేశం ద్వారా లక్షలాది మందికి స్ఫూర్తిని ఇచ్చిన ఆధ్యాత్మిక గురువు పోప్ ఫ్రాన్సిస్ మరణం తనకు చాలా బాధ కలిగించిందని చంద్రబాబు 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. మానవాళిని ప్రేమ, దయతో నడిపించారని కొనియాడారు.శాంతి సందేశం ద్వారా లక్షలాది మందికి స్ఫూర్తినిచ్చారని ఆయన గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల తరఫున ప్రపంచ క్యాథలిక్ సమాజానికి తన సంతాపం తెలియజేస్తున్నట్లు ప్రకటించారు. ఆధ్యాత్మిక నాయకత్వంలో తరతరాలకు పోప్ ఫ్రాన్సిస్ స్ఫూర్తిగా నిలిచారని నారా లోకేశ్ పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది జీవితాలను స్పృశించారని మంత్రి పేర్కొన్నారు.

## ఏపీ సీఎం చంద్రబాబుకు సీపీఐ నేత లేఖ



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన మెగా డీఎస్సీ నోటిఫికేషన్ హర్షణీయమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ పేర్కొన్నారు. అయితే, ఈ నోటిఫికేషన్ కు సంబంధించి అభ్యర్థుల ఆందోళనలను పరిగణనలోకి తీసుకోవాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వయోపరిమితిపై అభ్యర్థులు ఆందోళన చెందుతు న్నారని, వయోపరిమితిని 47 ఏళ్లకు పెంచాలని కోరారు. ఈ మేరకు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు సోమవారం రామకృష్ణ లేఖ రాశారు.2018 తర్వాత డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వలేదని రామకృష్ణ తన లేఖలో గుర్తుచేశారు. అప్పటి నుంచి డీఎస్సీ నోటిఫికేషన్ కోసం చాలామంది అభ్యర్థులు వేచి చూస్తున్నారని చెప్పారు. ఈ క్రమంలో అభ్యర్థుల్లో వయోపరిమితిపై ఆందోళన నెలకొందని చెప్పారు. వయోపరిమితి 47 ఏళ్లకు పెంచుతూ నిర్ణయం తీసుకోవాలని, మెగా డీఎస్సీ ప్రక్రియను వేగంగా పూర్తిచేయాలని రామకృష్ణ తన లేఖలో సీఎం చంద్రబాబును కోరారు.

## ఏపీలో టీచర్ల బదిలీలకు ముహూర్తం ఖరారు!



అమరావతి: ఏపీలో ఉపాధ్యాయుల బదిలీలకు రంగం సిద్ధమవుతోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇకపై ప్రతీ ఏటా ఉపాధ్యాయుల బదిలీలు ఉంటాయని విద్యామంత్రి నారా లోకేష్ చేసిన ప్రకటనకు అనుగుణంగా త్వరలో ఈ ప్రక్రియ చేపట్టేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. వీటికి సంబంధించి తేదీలు కూడా ఖరారైనట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. దీంతో పాటు బదిలీలు ఎలా జరుగుతాయన్న దానిపైనా వివరాలు అందుబాటులోకి వస్తున్నాయి.రాష్ట్రంలో ఈసారి మే 7వ తేదీన ఉపాధ్యాయుల బదిలీలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టబోతోంది. మే 15 వరకూ అప్లికేషన్లు ఆన్ లైన్ లో అప్ లోడ్ చేసేందుకు అవకాశం కల్పిస్తారని తెలుస్తోంది. అనంతరం మే 18 నుంచి 20వ తేదీ వరకూ ఎంఈవోల లాగిన్ లో సవరణలకు అవకాశం కల్పిస్తారు. ఆ తర్వాత మే 21 నుంచి 22 వరకూ డీఈవోల లాగిన్ లో వీటి సవరణకు అవకాశం ఉంటుంది. అనంతరం మే 29న ఉపాధ్యాయుల వ్యక్తిగత మొబైల్స్ కు బదిలీల వివరాలు పంపిస్తారు. వీటి ఆధారంగా ఉపాధ్యాయులు బదిలీ కావాల్సి ఉంటుంది.రాష్ట్రంలో ఉపాధ్యాయుల బదిలీలకు సంబంధించి ఇప్ప టికే ప్రభుత్వం ప్రత్యేక చట్టం తీసుకొచ్చింది. ఈ చట్టం ప్రకారం బదిలీల ప్రక్రియ నిర్వహించబోతున్నారు. ఆదర్శ ప్రాథమిక పాఠశాల విధానంకు అనుగుణంగా ఉపాధ్యాయుల సర్దుబాటు చేపట్టనున్నారు. రాష్ట్రంలో ఒకటి నుంచి అయిదో తరగతులకు అయిదు గురు ఉపాధ్యాయుల చొప్పున కేటాయిస్తారు. ఇప్పటికే ఈ కేటాయింపులు పూర్తయ్యాయి. రాష్ట్రంలో 7,500పైగా ఆదర్శ ప్రాథమిక పాఠశాలలు ఏర్పాటు చేసేందుకు తుది కసరత్తు జరుగుతోంది. అదే విధంగా వార్డు, గ్రామ పంచాయతీకో బడి ఏర్పాటు చేసేలా ప్రణాళిక రూపొందించారు. ఈ ప్రక్రియ మొత్తం ఈ నెల 30 నాటికి పూర్తి కానుంది.

## ఏపీ హైకోర్టులో వల్లభనేని వంశీకి నిరాశ



అమరావతి: స్థలం ఆక్రమణ కేసులో వైసీపీ నేత వల్లభనేని వంశీకి ఏపీ హైకోర్టులో నిరాశ ఎదురయింది. ఈ కేసులో ఆయన దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ ను హైకోర్టు ఈరోజు విచారించింది. కేసుకు సంబంధించి ప్రభుత్వం నుంచి ఆదేశాలు తీసుకోవాల్సి ఉందని కోర్టుకు ప్రభుత్వ న్యాయవాది తెలిపారు. దీంతో, కేసును హైకోర్టు వారంపాటు వాయిదా వేసింది. ఇప్పటికే ఈ కేసుకు సంబంధించి విజయవాడ జైల్లో వంశీ రిమాండ్ ఖైదీగా ఉన్నారు. వంశీపై ఈ కేసుతో పాటు గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి చేసిన కేసు, సత్యవర్ధన్ ను కిడ్నాప్ చేసిన కేసు కూడా ఉన్నాయి. ఈ మూడు కేసుల్లో ఆయన రిమాండ్ ఖైదీగా ఉన్నారు.

## పదో తరగతి ఫలితాల విడుదలకు సిద్ధం



అమరావతి: ఏపీలో ఈ ఏడాది పదో తరగతి పరీక్షల నిర్వహణను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రభుత్వం అందరి సహకారంతో విజయవంతంగా పూర్తి చేసింది.ఆ తర్వాత జవాబు పత్రాల మూల్యాకనం, కంప్యూటరీకరణ, ఇతర పనులు కూడా పూర్తి చేసుకొని ఫలితాల విడుదలకు రంగం సిద్ధం చేస్తోంది. ఈ మేరకు టెన్త్ పరీక్ష ఫలితాలకు సంబంధించిన వివరాలను విద్యాశాఖ అధికారులు ఇవాళ వెల్లడించారు. ఈసారి వాట్సాప్ లోనూ ఫలితాలను అందుబాటులోకి తెస్తున్నారు.రాష్ట్రంలో ఈ ఏడాది పదో తరగతి పరీక్ష ఫలితాలను ఈ నెల 23న విడుదల చేయబోతున్నారు. ఈ నెల 23న బుధవారం ఉదయం 10 గంటలకు ఫలితాలు విడుదల చేయబోతున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఆన్ లైన్ లో విడుదల చేసే ఈ ఫలితాలు విద్యాశాఖ అధికారిక వెబ్ సైట్ తో పాటు వాట్సాప్ లోనూ అందుబాటులో ఉండబోతున్నాయి. దీంతో వెబ్ సైట్ తో పాటు వాట్సాప్ లో ఫలితాలు ఎలా చెక్ చేసుకోవాలో అధికారులు వివరాలు వెల్లడిం చారు.పదో తరగతి పరీక్షకు హాజరైన విద్యార్థులు అధికారిక వెబ్సైట్ https://bse. ap.gov.in ద్వారా లేదా వాట్సాప్ మన మిత్ర (95523 00009) ద్వారా ఫలితాలు చెక్ చేసుకోవచ్చు. వాట్సాప్ లో ఈ నంబర్ సేవ్ చేసుకుని హాయ్ అని మెసేజ్ పెడితే ప్రభుత్వ సర్వీసులన్నీ కనిపిస్తాయి. ఇందులో పదో తరగతి పరీక్ష ఫలితాలను ఎంచుకుని హాల్ టికెట్ నంబర్ ఎంటర్ చేస్తే చాలు ఫలితాలను తెలుసుకోవ చ్చు.ఈ ఏడాది మొత్తం 6,19,275 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాశారు. వీరి జవాబు ప్రశ్నాల మూల్యాంకనం ఏప్రిల్ 15 నాటికి పూర్తి చేశారు. అనంతరం ఫలితాల కంప్యూట రీకరణ ప్రక్రియ పూర్తి చేసారు. అనంతరం ఫలి తాలను ఆన్ లైన్, వాట్సాప్ లో అప్ లోడ్ చేసి వి ద్యార్థులకు ఎల్లుండి అందుబాటులోకి తెస్తున్నారు.

## మోడీ టూర్‌కు జగన్‌కూ ఆహ్వానం ?

### మంత్రుల కమిటీ నిర్ణయాలు..!



అమరావతి: ఏపీలో అమరావతి రాజధాని నిర్మాణంపై కూటమి ప్రభుత్వం వేగంగా అడుగు లేస్తోంది. గతంలో జరిగిన తప్పిదాల్ని సరిదిద్దుకుని ఈసారి పక్కా ప్రణాళికతో ముందుకెళుతోంది. ఇందులో భాగంగా అమరావతి రాజధాని పునర్ నిర్మాణ పనుల్ని త్వరలో ప్రారంభించబోతోంది.ఈ కార్యక్రమానికి ప్రధాని మోడీని ముఖ్య అతిథిగా ఆహ్వానించింది. ఈ నేపథ్యంలో మే2న వచ్చేందుకు ప్రధాని మోడీ కూడా అంగీకరించారు. దీంతో మోడీ టూర్ విజయవంతం చేసేందుకు చంద్రబాబు మంత్రుల కమిటీని నియమించారు. మే 2న అమరావతిలో జరిగే ప్రధాని మోడీ టూర్ కు 5 లక్షల మంది వరకూ వస్తారని అంచనా వేస్తున్నారు. ఇందులో ఎక్కడా లోటుపాట్లు లేకుండా చూసేం దుకు, ఇతర ఏర్పాట్ల కోసం నియమించిన మంత్రి వర్గ ఉపసంఘం ఇవాళ సమావేశం అయింది. ఇందులో మంత్రులు నారా యణ,పయ్యావుల కేశవ్, నాదెండ్ల మనోహ ర్,సిఎస్ విజ యానంద్, నోడల్ అధికారి వీర పాండ్యన్,ఇతర అధికారులు పాల్గొన్నారు. వీరు ప్రధాని టూర్ ఏర్పాట్లపై చర్చించారు.అనంతరం మంత్రుల భేటీ వివరాలను మున్సిపల్ మంత్రి నారాయణ వెల్లడించారు. ప్రధాని పర్యటన విజయవంతం చేసేందుకు మంత్రులు, అధికారులు చర్చిం చామని ఆయన తెలిపారు. మే రెండో తేదీ మధ్యాహ్నం 3 గంటలకు ప్రధాని అమరావతి వస్తారన్నారు. సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకూ బహిరంగ సభ ఉంటుందన్నారు. అమరావతి పునర్నిర్మాణ పనులను ప్రధాని ప్రారంభిస్తారన్నారు. సభా వేదిక వద్దకు చేరుకునేందుకు ఏడు రోడ్లు గుర్తించామన్నారు. ఇప్పటికే ఎవరెవరు ఏం చేయాలనే బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు.మోడీ సభకు కనీసం 5 లక్షల మంది ప్రజలు వస్తారని అంచనా వేస్తున్నట్లు నారాయణ తెలిపారు.సభకు వచ్చే వారికి మంచి నీరు సరఫరా,పార్కింగ్,ఇతర వసతులు కల్పిస్తామన్నారు. అందరూ సమన్వయం చేసుకుని ప్రధాని పర్యటన విజయవంతం చేస్తామని తెలిపారు. అలాగే గతంలో మాదిరిగా ప్రతిపక్షాలను ఇప్పుడు కూడా ఆహ్వానిస్తామని ఆయన క్లారిటీ ఇచ్చారు. గతంలో ప్రధాని మోడీ అమరావతి రాజధాని శంఖుస్థాపనకు వచ్చినప్పుడు అప్పటి టీడీపీ ప్రభుత్వం ఆహ్వానించినా జగన్ హాజరుకాలేదు. ఈసారి అయినా వెళతారా లేదా చూడాల్సి ఉంది.

# ఎడిటోరియల్

## శ్రేయో సమాజమే ధరిత్రికి రక్ష

వాతావరణ మార్పును అరికట్టే చర్యలు భారత్ చేపట్టకూడదు%-% ఇవి, 'యూరోపియన్ దేశాల వాతావరణ మార్పు నిరోధక కార్యక్రమ' ప్రతినిధులతో సంభాషిస్తూ నేను అన్న మాటలు. ఆ మాటలకు వారు కంగారుపడడాన్ని నేను గమనించాను. నేను ఏ కారణాలతో ఆ అభిప్రాయాన్ని వ్యక్తం చేశానో వారికి వివరించాను. భారత్ లాంటి దేశాలు ఎదుర్కొంటున్న ముఖ్యమైన సవాళ్లలో అభివృద్ధి ప్రధానమైనది. అభివృద్ధి అనేది సమ్మిళితంగా, సుస్థిరంగా ఉండి తీరాలని మనం నేడు సునిశ్చితంగా విశ్వసిస్తున్నాం కదా. స్థానిక కాలుష్యాన్ని తగ్గించేందుకు, హరిత జీవనాధారాలను పెంపొందించేందుకు మేము చేపట్టే చర్యలే హరిత గృహ వాయు ఉద్గారాలను తగ్గించుతాయి. ఈ విధంగా గ్రీన్ హౌజ్ వాయు ఉద్గారాలను తగ్గించేందుకు ఉద్దేశించిన మార్పు... 'వాతావరణ మార్పు నిరోధక కార్యాచరణ ప్రణాళిక' (నేషనల్లీ డిటర్‌మైన్డ్ కంట్రిబ్యూషన్ %-% ఎన్‌డీసీ) అభివృద్ధి సాధన, వాతావరణ మార్పును అరికట్టడం అనే సహ%-%ప్రయోజనాల ప్రాతిపదికన ఉంటుంది. ఆ ప్రణాళికను సరైన విధంగా అమలుపరిచిన పక్షంలో సంభవించే అభివృద్ధి తక్షణ వాతావరణ మార్పు సంక్షోభాన్ని కూడా నివారిస్తుంది. ఈ ద్వంద్వ లక్ష్యాల (అభివృద్ధి సాధన, వాతావరణ మార్పు నిరోధం)ను సాధించడమనేది మా ప్రయోజనాలను కాపాడుకునేందుకు చాలా ముఖ్యం. వాతావరణ మార్పు ప్రభావాలకు మేము అమితంగా నష్టపోతున్నాం. అయితే భిన్న వ్యూహంతో అభివృద్ధి సాధనకు మేము పూనుకుంటే వాతావరణ మార్పును నివారించే ఏకైక లక్ష్యంతో రూపొందించిన కార్యాచరణ పథకాల వల్ల ఉత్పన్నమయ్యే అనూహ్య ప్రమాదాలను నివారించుకోగలుగుతాము.ఏమంత సులువు కానివి, సరళమైనవి కానివీ అయిన మేము తీసుకుంటున్న చర్యలు ప్రజల ఆమోదాన్ని పొందేందుకు దోహదం చేస్తాయి. ఇంతకూ నా ఈ వాదనలను యూరోపియన్ వాతావరణ మార్పు నిరోధక నిపుణులు అమోదించారని నేను కచ్చితంగా చెప్పలేను. ఎందుకంటే యూరోపియన్ దేశాలు ప్రధానంగా హరిత గృహ వాయు ఉద్గారాల తగ్గింపునకు మాత్రమే అమిత ప్రాధాన్యమిస్తున్నాయి. ఈ అంశాన్ని విపులీకరిస్తాను. చాలా ఇతర దేశాల వలే భారత్ కూడా సత్వర సమ్మిళిత అభివృద్ధిని సాధించవలసి ఉన్నది. కోట్లాది మందికి ఉపాధి, ఆరోగ్య భద్రత, విద్య, గృహవసతి, విద్యుత్ సరఫరా సమకూర్చవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నది. ఇదే భారతదేశ అభివృద్ధి నమూనాలో ప్రథమ ప్రాధాన్యం పొందుతున్న అంశం. సమస్త ప్రజల అవసరాలను తీర్చే విధంగా మా అభివృద్ధి ఉండి తీరాలి. ఈ దృష్ట్యా అభివృద్ధి నమూనాను మార్చుకోవలిసిన అవసరమున్నది. పెట్టుబడి%-%సాంద్ర, సహజ వనరుల వనరుల %-%సాంద్ర అభివృద్ధి మార్గాన్ని మేము అనుసరించలేము. ఆ అభివృద్ధి పథం పర్యావరణ విధ్వంసానికి, సమాజంలో అసమానతల పెరుగుదలకు మాత్రమే దారితీస్తుంది. పాశ్చాత్య దేశాల అభివృద్ధి నమూనాను భారత్ అనుసరించకూడదని, అనుసరించడం వాంఛనీయం కూడా కాదనే వాస్తవాన్ని దశాబ్దాల అనుభవాల ఆధారంగా మేము గ్రహించాము.అభివృద్ధి మూలంగా ధ్వంసమైన పర్యావరణాన్ని పునరుద్ధరించుకునేందుకు అవసరమైన ఆర్థిక వనరులు మాకు లేవు. అభివృద్ధి సాధనకు ఉద్దేశించిన విధానాలలోనే వాతావరణ చర్యలు అంతర్భాగంగా ఉండి తీరాలి. ఉదాహరణకు 'వాయు' కాలుష్యాన్ని నివారించలేమని మాకు తెలుసు. చలనశీలతకు కొత్త రూపమివ్వకుండా వాయుకాలుష్య సమస్యను పరిష్కరించుకోలేము. వ్యక్తిగత వాహనాల సంఖ్య అంతకంతకూ పెరిగిపోతోంది. రోడ్లు అన్నీ వాటితో నిండిపోతున్నాయి. రద్దీని, కాలుష్యాన్ని పెంచుతున్నాయి. ఈ కారణంగానే విద్యుత్ వాహనాల వినియోగాన్ని పాశ్చాత్య దేశాలు పోత్సహిస్తున్నాయి. పారిశ్రామిక రంగం వ్యయాల తగ్గుదలకు, పోటీ సామర్థ్యాన్ని మెరుగుపరుచుకునేందుకు తోడ్పడే సాంకేతికతల అభివృద్ధికి పెద్ద ఎత్తున మదుపులు చేయవలసి ఉందనే వాస్తవాన్ని మా అనుభవాల నుంచి తెలుసుకున్నాం. ఉదాహరణకు సిమెంట్ పరిశ్రమనే తీసుకోండి. అది ఫ్లై%-%యాష్‌ను సున్నపురాయికి ప్రత్యామ్నాయంగా ముడి పదార్థంగా ఉపయోగించుకుంటోంది. దీని వల్ల విద్యుత్ ఉత్పాదన వ్యయాలు తగ్గుతున్నాయి. తక్కువ%-%కార్బన్ ఉద్గారాల పారిశ్రామికీకరణ భవిష్యత్తు అదే విధంగా సమరీతిలో లబ్ధికరంగా ఉండగలదు. మరో ముఖ్యమైన విషయమేమిటంటే హరిత ఆర్థిక వ్యవస్థ భావనపై కొత్త ఆలోచన చేయవలసిన అవసరమున్నది. దాని నిర్మాణాన్ని పునః రూపొందించుకోవాలి హరిత ఉపాధి గురించి ప్రశంసాపూర్వక, ప్రోత్సాహకరమైన మాటలు మాట్లాడితే సరిపోదు, పునరుద్ధరణీయ ఇంధనాలు, విద్యుత్ వాహనాలతో జీవనోపాధుల అవకాశాలు పెరగవుగాక పెరగవు. నిజానికి బొగ్గు ఆధారిత వేడి కొలిమి (బ్లాస్ట్ ఫర్నేస్) నుంచి విద్యుత్ ఫర్నేస్‌కు మారినప్పటికీ బ్రిటన్‌లో వేలాది ఉద్యోగాలు మటుమాయమయ్యాయి.ఈ కారణంగానే ప్రజలు వాతావరణ మార్పు గురించి ఎంతగా కలవరపడుతున్నారో జీవనోపాధుల గురించి కూడా అంతే ఆందోళన చెందుతున్నారు. చెప్పవచ్చినదేమిటంటే స్థానిక జీవనాధారాలకు స్థానిక వనరులను ఉపయోగించుకోవడం ద్వారా భారత్ తన ఆర్థిక వ్యవస్థను సరికొత్త రీతిలో నిర్మించుకోవాలి. తద్వారా వాతావరణ వైపరీత్యాలను తట్టుకోగలగడంతో పాటు ఉపాధికై ప్రజల వలసలను కూడా నిలిపివేయగలుగుతాము. సహజవనరులను మితిమీరినస్థాయిలో వినియోగించుకుని సరుకులు ఉత్పత్తి, ఎగుమతులతో స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) పెంపుదలే లక్ష్యంగా ఉండే ఆర్థిక వ్యవస్థ భారత్‌కు మేలు చేయదు. స్థానిక జీవనాధారాలను ఇతోధికంగా పెంపొందించేలా పర్యావరణ వ్యవస్థ అభివృద్ధికి తోడ్పడే ఆర్థిక వ్యవస్థే భారత్‌కు శ్రేయస్కరమైనది.

# జిల్లాలో ప్రజా సమస్యలను పరిష్కరించడానికి ప్రత్యేక చర్యలు తీసుకున్నాం: జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి



రాయల్ జర్నలిజం(చీరాల) ఏప్రియల్ 21 : ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించే దిశగా నియోజకవర్గ స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్నీ నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అన్నారు. సోమవారం చీరాల మున్సిపల్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి చీరాల శాసనసభ్యులు ఎం. ఎం కొండయ్య నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజా సమస్యలను పరిష్క రించడానికి ప్రత్యేక చర్యలు తీసుకు న్నామన్నారు. జిల్లాలో గిరిజన ప్రజలు విభిన్న ప్రతిభావంతుల సమస్యలను పరిష్కరిం చడానికి ప్రతి మూడవ శు క్రవారం ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాలేని గిరిజన ప్రజలు, మహిళలు, విభిన్న ప్రతిభావంతుల కోసం నియోజకవర్గ స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆయన చెప్పారు. చీరాల నియోజక వర్గంలో భూములకు సంబంధించి ఇంటిని స్థలాలు, గృహ నిర్మాణాలు, పెన్షన్లు గురించి పోలీస్ శాఖకు సంబంధించిన అర్జీలు ఎక్కువగా వచ్చాయని ఆయన అన్నారు. ఓడరేవు పంచాయితీ సిద్దూర్ కాలనీలో నిలిచి పోయిన గృహా నిర్మాణాలను ప్రభుత్వ శ్రద్ధ తీసుకొని పూర్తి చేయాలని ప్రజలు కోరారని ఆయన చెప్పారు. గృహ నిర్మాణ శాఖ అధికారులను పరిశీలించి రెండు రోజుల్లో నివేదికలు ఇవ్వాల్సిందిగా అధికారులకు ఆదేశాలు ఇచ్చా మన్నారు. చీరాలలో కొంతమంది గిరిజను లు స్మశాన స్థలములో నివాసాలు ఉంటు న్నారని వాటిని పరిశీలించి చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కలెక్టర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చీరాల శాసనసభ్యులు ఎం. ఎం కొండయ్య మాట్లాడుతూ చీరాల నియోజకవర్గ కేంద్రంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. నియోజకవర్గ స్థాయిలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాలకు జిల్లా స్థాయి అధికారులు రావడం వల్ల సమస్యలు వెంటనే పరిష్కారం పరిష్కారం అవుతాయని చెప్పారు. చీరాల నియోజకవర్గంలో ఖాళీ భూములను గుర్తించి పేద ప్రజలకు ఇంటిని స్థలాలు ఇవ్వడానికి చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. ఈకార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవిన్యూఅధికారి జి. గంగాధర్ గౌడ్ , జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి, మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాధమాధవి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి విజయమ్మ , జిల్లాసాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాజ్ దిబోరా, చీరాల రెవిన్యూ డివిజనల్ అధికారి చంద్రశేఖర్, మున్సిపల్ కమిషనర్ అబ్దుల్ రషీద్, చీరాల తాసిల్దార్ గోపికృష్ణ, వేటపాలెం తహసీల్దార్ పార్వతి తదితరులు పాల్గొన్నారు.



# లే అవుట్ల క్రమబద్ధీకరణలో నిబంధనలు పాటించాలి: జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి




రాయల్ జర్నలిజం(బాపట్ల) ఏప్రియల్ 21 : సోమవారం స్థానిక కలెక్టరేట్లోని వీక్షణ సమావేశ మందిరంలో బాపట్ల మున్సిపాలిటి మరియు బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలోని అక్రమ లే అవుట్ ల పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల శాసనసభ్యులు వేగేసిన నరేంద్ర వర్మ, బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ సెలగల రాజశేఖర్ బాబు పాల్గొన్నారు.2019 నుండి మున్సిపాలిటీ మరియు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలోని అక్రమ లే అవుట్ల ను గుర్తించి వివరాలు తెలపాలని ప్రభుత్వం ఆదేశించిందని దానికి సంబంధించి మున్సిపాలిటీ, బావుడా పరిధిలోని తొమ్మిది మండలాలలో మొత్తం 183




లే అవుట్లను గుర్తించి వాటి వివరాలను డిటిసిపికి పంపటమైనదని, వివరాలను పత్రికలలో ప్రచురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందని అధికారులు జిల్లా కలెక్టర్ కు వివరించారు. అందులో 86 లే అవుట్లను 22ఎ కింద గుర్తించి రిజిస్ట్రేషన్ కాకుండా చర్యలు తీసుకోవాలని కమిషనర్,స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ కు పంపడమైనదని మిగిలిన లే అవుట్లను సబ్ డివిజన్లుగా చేసి పంపాలని వాటిని తిప్పి పంపారని వారు కలెక్టర్ కు వివరించారు. 183 లే అవుట్ల క్రమబద్ధీకరణకు సాధ్యాసాధ్యాలపై జిల్లా కలెక్టర్ అధికారులను ఆరా తీశారు. కొత్త లేఅవుట్ల అనుమతులకు వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో నిశితంగా పరిశీలించి నిబంధనల మేరకు అనుమతులు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ల్యాండ్ కన్వర్షన్ కు, ఇంటి నిర్మాణాలకు సంబంధించి మునిసిపాలిటీ, బావుడా, పంచాయతీ పరిధిలోని నిబంధనలను ప్రజలకు అర్థమయ్యే విధంగా తయారు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. లేఅవుట్ల క్రమబద్ధీకరణ ఆలస్యం అవుతుందని, తద్వారా ప్రభుత్వానికి వచ్చే రాబడి తగ్గుతుందని, బాపట్ల అభివృద్ధికి ఆటంకం కలుగుతుందని,వాటిని వీలైనంత త్వరలో నిబంధనల మేరకు క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకోవాలని బాపట్ల శాసనసభ్యులు వేగేసిన నరేంద్ర వర్మ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి డి గంగాధర్ గౌడ్, డిపిఓ ప్రభాకర్, బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి గ్లోరియా, బాపట్ల మున్సిపల్ కమీషనర్ రఘునాథ్ రెడ్డి, బావుడా ప్లానింగ్ అధికారి షేక్ ఖలీషా మరియు తదితరులు పాల్గొన్నారు. ప్రతి నెల రెండు రోజులు నియోజకవర్గస్థాయిలో పీజీ ఆర్ఎస్ నిర్వహిస్తామని తెలిపారు. అదే క్రమంలో నియోజకవర్గాల అభివృద్ధిపై అధికారులతో సమీక్ష చేస్తామన్నారు. చీరాల నియోజకవర్గంలో మరుగు నీటి వ్యవస్థను అభివృద్ధి చేయాలని చీరాల శాసనసభ్యులు ఎం మాలకొండయ్య జిల్లా కలెక్టర్ దృష్టికి తెచ్చారు. కాల్వల నిర్వహణ అధ్వానంగా ఉందని, నూతనంగా కాల్వలు నిర్మించాలన్నారు. స్మశాన భూమి ఆక్రమణకు గురవుతుందని, తక్షణమే ఆక్రమణలు తొలగించాలన్నారు. కాల్ మనీ తరహాలో వడ్డీ వ్యాపారులు ప్రజల నుంచి అధిక వడ్డీలు వసూలు చేస్తున్నారని, వాటిని నియంత్రించాలని కోరారు. దెబ్బతిన్న రహదారులు నిర్మించాలన్నారు. ఇంటి స్థలాలు లేక పేదలు కాల్వల గట్లపై నివాసం ఉంటున్నారని కలెక్టర్ కి వివరించారు. విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయం ఏర్పడుతుందని, సరిగా సరఫరా జరగడం లేదని, నియోజకవర్గంలో రెండు విద్యుత్ సబ్ స్టేషన్లు నిర్మించాలన్నారు. ఫిషింగ్ హార్బర్, హ్యాండ్ లూమ్ పార్క్ ల నిర్మాణాలు చేపట్టాలన్నారు. జగనన్న కాలనీలలో ఖాళీ స్థలాలను నిరుపేదలకు కేటాయించాలన్నారు. ఉపాధి హామీ పథకం నిధులు అదనంగా కేటాయించి, అభివృద్ధికి సహకరించాలని కోరారు. చీరాలలో తాగు నీటి సమస్య అధికంగా ఉందని, శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విన్నవించారు. 3000 మంది మహిళలకు కుట్టు శిక్షణలు ఇవ్వడానికి ప్రణాళికలు రూపొందించామన్నారు. చీరాల నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి జరిగేలా సహకరించాలని కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, చీరాల పురపాలక సంఘం చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, ఆర్డీవో చంద్రశేఖర్, మున్సిపల్ కమిషనర్ అబ్దుల్ రషీద్, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ లో వేతన బకాయిలు చెల్లించాలి: సిఐటియు




కంచికచర్ల ఏప్రిల్ 21:జాతీయ ఉపాధి హామీ లో వేతన బకాయిలు చెల్లించాలి, పని ప్రదేశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి, సమ్మర్ అలవెన్స్ పునరుద్దరించాలి,అడిగిన వారందరికీ పని కల్పించాలని కోరుతూ కంచికచర్ల ఎండిఓ కి వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట కళ్యాణ్ మాట్లాడుతూఉపాధిహామీ చట్టానికి ప్రమాదం ముంచుకొచ్చింది. బిజెపి ప్రభుత్వం ఈ పథకానికి నిధులు తగ్గించింది. ఇక నుండి కూలీలు రెండుపూటలు పని చేయాలని, వేసవి వేతనం (సమ్మర్ అలవెన్స్) రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. కూలీలు పని కోరి పోకపోతే ఆ పని దినాలు రద్దు చేస్తామని చెబుతుంది. ప్రతివారం కొలతలు తీసేటప్పుడు టెక్నికల్ అసిస్టెంట్తో ధృవీకరణ పత్రం తీసుకోవాలని కొత్త కొత్త నిబంధనలు పెట్టింది. ఈ పనులు ఒత్తిడితో కూలీలే మాకొద్దు బాబోయి అనేలా కేంద్ర ప్రభుత్వం దుర్మార్గమైన కుట్రకు పాల్పడింది. అనేక ఏళ్లగా పోరాడి సాధించుకున్న చట్టం ఇది. ఎవరో మనకు పెట్టిన బిక్ష కాదు. ఇది మన హక్కు కనుక ఈ చట్టాన్ని కాపాడుకోవాలి.ఉపాధిహామీ పనులు చేస్తే కొలతల ప్రకారం వేతనాలు ఇస్తారు తప్ప రోజు కూలీ కాదనేది మనందరికి తెలుసు. ఎంత పని చేస్తే అంత కూలి. అయినా ఇప్పటికీ కొన్నిచోట్ల రూ. 160 - 170/-లు మాత్రమే కూలి వచ్చే గ్రామాలు ఉన్నాయి. రెండు పూటలు పని అంటే ఉదయం 6 గంటల నుండి 11.00 గంటల వరకు తిరిగి మధ్యాహ్నం 2 గంటల నుండి 5 వరకు రోజుకు 8 గంటలు పని చేసి మస్టర్ వేసుకోవాలి. పని ప్రదేశం 5 కి.మీ ఉంటే రోజుకు 20 కి.మీ నడవాలి. మన శక్తంతా దీనికే సరిపోతుంది. వృద్ధులు, గర్భవతులు, అనారోగ్యంతో ఉన్నవారు ఈ ఎండకు తట్టుకోలేక చనిపోయే ప్రమాదం ఉంది. పోనీ కొలతలు లేకుండా వేతనం రూ. 307/-లు ఇస్తారా అంటే అదీలేదు. ఎంత పని చేస్తే అంతే వేతనం. ఏప్రిల్ నుండి జూన్ వరకు ఎండా కాలంలో నేల గట్టిగా ఉంటుంది. గునపం, గడ్డపార దిగదు. కానీ ఇప్పటి నుండి సమ్మర్ అలవెన్స్ రద్దు చేస్తున్నామని జి.వో ఇచ్చారు.ఇప్పటికే వ్యవసాయ రంగంలో పనులు తగ్గాయి. ఉన్న కొద్దిపాటి వ్యవసాయ పనులలో కూడా భారీగా యంత్రాలు వచ్చి కూలీల పొట్టగొడుతున్నాయి. అందుకే చేయడానికి పనిలేక లక్షలాది మంది పేదలు పొట్ట చేత పట్టుకొని వలసలు పోతున్నారు. ఈ సమయంలో ఉపాధిహామీ పనులే మనకు అండ. ఈ పథకం ఉండబట్టే పేదలు ప్రాణాలు నిలబెట్టుకుంటున్నారు. పోరాడి సాధించుకున్న ఉపాధిహామీ చట్టాన్ని యథావిధిగా అమలు చేయించుకోవాలి.కంచికచర్ల మండల అభివృద్ధి అధికారికి ఇచ్చిన వినత పత్రంలో ఈ కింది డిమాండ్లను పొందుపరచడం జరిగినదిడిమాండ్స్ కేంద్ర బిజెపి ప్రభుత్వం ఇచ్చిన సర్క్యులర్ నెం: 17000 (31)ను రద్దు చేయాలి. ఉపాధి హామీలో రెండుపూటల పని రద్దు చేయాలి.సమ్మర్ అలవెన్స్ కొనసాగించాలి. టెక్నికల్ అసిస్టెంట్ ధృవీకరణ పత్రం రద్దు చేయాలి. 100 రోజులు పని చేసిన ప్రతి కుటుంబానికి పనిముట్లు, టెంట్ ఇవ్వాలి.బకాయి వేతనాలు ఇచ్చేటప్పుడు వడ్డీతో కలిపి ఇవ్వాలి. కేంద్ర బడ్జెట్లో ఉపాధిహామీకి రూ.2 లక్షల 40 కోట్లు నిధులు కేటాయించాలి.కుటుంబానికి 200 రోజుల పని, రోజుకి రూ.600/-లు వేతనం ఇవ్వాలి.పనికోసం దరఖాస్తు చేసుకున్నవారికి పని కల్పించకపోతే నిరుద్యోగ భృతి ఇవ్వాలి.వారం వారం ఫే సిప్లు ఇవ్వాలి,మంచినీరు ప్రభుత్వ సరఫరా చేయాలి మెడికల్ కిట్లు పని ప్రదేశాల్లో ఉంచాలి, టెంట్లు పని ప్రదేశంలో వేయాలిజాబు కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించి ప్రమాద భీమా 10 లక్షల రూపాయలు ఇవ్వాలిపట్టణాల్లో ఉపాధిహామీ పథకాన్ని ప్రవేశ పెట్టాలి. ఉపాధి మేట్లకు రూ. 5/- పారితోషికం అమలు చేయాలి. సెల్ఫోన మంజూరు చేయాలి.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు ఎం సోమేశ్వరరావు ,కంచికచర్ల మండలం కార్యదర్శి బి.భూషణం పాల్గొన్నారు.

# "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంకు హాజరైన 71 మంది అర్జీ దారులు....

- పిజిఆర్ఎస్ ద్వారా వచ్చిన అర్జీలను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించబోము
- దివ్యాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులను అత్యంత ప్రాధాన్యతతో చట్ట పరిధిలో విచారించి పరిష్కరించాలి.
- సహృదయ భావనతో స్పందించి వృద్ధుల వద్దకు వెళ్లి స్వయంగా వారి సమస్యలు తెలుసుకున్న జిల్లా ఎస్పీ





రాయల్ జర్నలిజం(బాపట్ల) ఏప్రియల్ 21 : దివ్యాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులు అత్యంత ప్రాధాన్యతతో చట్ట పరిధిలో విచారించి పరిష్కరించాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని ఎస్పీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయానికి వచ్చిన 71 మంది అర్జీదారులు వారి సమస్యలను జిల్లా ఎస్పీకి విన్నవించుకొని వ్రాతపూర్వకమైన అర్జీలను అందజేసినారు. జిల్లా ఎస్పీ అర్జీదారుల సమస్యలను కూలంకషంగా విని, వారు ఇచ్చిన అర్జీలను పరిశీలించి సంబంధిత అధికారులకు ఫోన్ చేసి అర్జీలను చట్ట పరిధిలో విచారించి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. కర్లపాలెం మండలం గణపవరంకు చెందిన కప్పల వెంకట సుజాత అను మహిళా అంగవైకల్యంతో బాధపడుతు నడవలేని స్థితిలో వున్న దివ్యాంగుడైన ఆమె కుమారుడు యశ్వంత్ కుమార్ ను ఆటోలో తీసుకొని పోలీస్ ప్రధాన కార్యాలయానికి వచ్చింది. ఆ విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ సహృదయ భావనతో స్పందించి స్వయంగా కార్యాలయం బయటికి వచ్చి ఆటోలో ఉన్న యశ్వంత్ ను చూసి వారి సమస్యను అడిగి తెలుసుకున్నారు. చట్ట పరిధిలో వారి సమస్యను పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని సంబంధిత పోలీస్ అధికారులను ఆదేశించారు. పిట్లవానిపాలెం మండలం చందోలు గ్రామానికి చెందిన మహమ్మద్ ఇలియాజ్ అను అతను, మరొక వృద్ధురాలు వృద్ధాప్యం వల్ల నడవడానికి ఇబ్బంది పడుతూ పోలీస్ ప్రధాన కార్యాలయానికి రాగా వారి పరిస్థితిని గురించి పోలీస్ అధికారుల ద్వారా తెలుసుకున్న జిల్లా ఎస్పీ స్వయంగా వారి వద్దకే వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యను చట్ట పరిధిలో విచారించి పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు వారి సమస్యల పరిస్కారం కోసం పోలీస్ స్టేషన్లకు, కార్యాలయాలకు వచ్చినప్పుడు వారిపట్ల పోలీస్



అధికారులు సిబ్బంది మర్యాదపూర్వకంగా వ్యవహరించాలన్నారు. వారి ఫిర్యాదులకు ముఖ్య ప్రాధాన్యతనిచ్చి, చట్ట పరిధిలో విచారించి బాధితులకు తగిన న్యాయం చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చిన అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలన్నారు. అర్జీలు పరిష్కారానికి తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను పోలీస్ ప్రధాన కార్యాలయానికి పంపాలన్నారు. అర్జీలను పరిష్కరించడంలో జాప్యత వహించినా, నిర్లక్ష్యంగా వ్యవహరించినా సంబంధిత అధికారులపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్, సిసిఎస్ డిఎస్పి జగదీష్ నాయక్ ఇతర పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ల్యాబ్ పరికరాలు సిద్ధం.. ప్రయోగాలు కీలకం

ఏలూరు : విజ్ఞాన శాస్త్రానికి ప్రయోగశాల ఒక శక్తిమంతమైన అభ్యాసన వనరుగా గుర్తించిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆ దిశగా దృష్టి సారించారు. విజ్ఞానశాస్త్ర విద్యలో అంతర్భాగమైన ప్రయోగశాల సైన్స్ కు చెందిన వివిధ భావనలు అర్థం చేసుకుని జ్ఞానాన్ని పెంపొందించడానికి ఇది ఉపయోగపడుతుందని ఎంపీ మహేష్ కుమార్ గుర్తించారు. ఎంపీగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన ప్రభుత్వ ఉన్నత పాఠశాలల సందర్శన సందర్భంగా ల్యాబ్ పరికరాల కొరత ఉన్నట్లు ప్రధానోపాధ్యాయుల ద్వారా తెలుసుకున్నారు. ప్రయోగాలు చేయడం ద్వారా విద్యార్థులు ప్రత్యక్ష అనుభవ విజ్ఞానాన్ని పొందగలుగుతారని, ప్రయోగశాలల ద్వారా ఉపాధ్యాయులు విద్యార్థులలో పరిశీలన, వర్గీకరణ, విశ్లేషణ మొదలైన నైపుణ్యాలు పెంపొందించగలరని భావించిన ఎంపీ మహేష్ కుమార్ ల్యాబ్ పరికరాలు సమకూర్చుతానని ఎంపీ మహేష్ కుమార్ అప్పట్లో హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం ఎంపీ నిధుల నుంచి రూ.2 కోట్లు కేటాయించారు. ఏలూరు పార్లమెంటు పరిధిలో మొదటి విడతగా 50 ఉన్నత పాఠశాలలను ఎంపిక చేసి ఒక్కో పాఠశాలకు రూ.4 లక్షల విలువైన ల్యాబ్ పరికరాలను ఇటీవల స్థానిక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య, ఇన్చార్జి కలెక్టర్ ధాత్రిరెడ్డి, ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, డిఈఓ వెంకట లక్ష్మమ్మ, అధికారులతో కలిసి ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. ఒక్కో పాఠశాలకు ఇచ్చిన కిట్లలో 250 వరకు భౌతిక, రసాయన, గణిత, సామాజిక శాస్త్రాల ల్యాబ్ పరికరాలు ఉన్నాయి. వీటి ద్వారా విద్యార్థులు ప్రయోగాలు చేయడం వల్ల వివిధ విజ్ఞాన శాస్త్ర విషయాలపై ఆసక్తి పెంచుకుని, వాటి గురించి తెలుసుకుని భవిష్యత్తుకు విజ్ఞానపరంగా బాటలు వేసుకునేందుకు దోహదం చేయనుంది.

**మలి విడతల్లో మిగిలిన పాఠశాలలకు ల్యాబ్ పరికరాలు పంపిణీ**

శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవడమే కాకుండా వివిధ విషయాలను తెలుసుకోవడంలోనూ, సమస్య పరిష్కారం చేయడంలోనూ శాస్త్రీయ పద్ధతిని విద్యార్థులు వినియోగించు కోగలుగుతారు.అంతేకాక ప్రయోగశాలలో చేసే ప్రాక్టికల్స్ వల్ల విజ్ఞానాత్మక సామర్థ్యాలు, శాస్త్రీయ నైపుణ్యాలు, విజ్ఞానశాస్త్రం పట్ల అవగాహన పెంపొందించుకోవడానికి వీలు కలుగుతుంది. గతంలో ఏ ఎంపి చేయని విధంగా ఉన్నత పాఠశాలలకు ల్యాబ్ పరికరాలు సమకూర్చిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కు విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలియజేశారు. మలి విడతల్లో మిగిలిన పాఠశాలలకు కూడా ల్యాబ్ పరికరాలు సమకూర్చుతామని ఎంపీ మహేష్ కుమార్ చేసిన ప్రకటనను ప్రధానోపాధ్యాయులు స్వాగతిస్తున్నారు. ఇప్పటి వరకు ఉన్నత పాఠశాలలో ప్రయోగాల తరగతుల నిర్వహణకు ల్యాబ్ పరికరాల కొరత అవరోధంగా మారింది. ఇకపై ఎంపీ మహేష్ కుమార్ సమకూర్చిన ల్యాబ్ పరికరాలతో ఫలవంతంగా నిర్వహించడానికి వీలు కలుగుతుందని ఉపాధ్యాయులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# అమిత్ షాతో చంద్రబాబు భేటీ

## ఏపీకి మరో కేంద్ర మంత్రి, ఆయనకే రాజ్యసభ..!



అమరావతి: ఏపీలో రాజకీయం ఆసక్తి కరంగా మారుతోంది. కూటమి పార్టీలుగా కొనసాగు తూనే సొంతంగా బలం పెంచుకోవటమే లక్ష్యంగా మూడు పార్టీలు వ్యూహాలు అమలు చేస్తున్నాయి. ఇక, తెలుగు రాష్ట్రాల్లో బీజేపీ ఈ సారి కొత్త కార్యాచరణ సిద్దం చేస్తోంది. ఈ క్రమంలోనే పార్టీ జాతీయాధ్యక్షుడు తో సహా రెండు తెలుగు రాష్ట్రాలకు కొత్త అధ్యక్షులను ప్రకటించనుంది. ఇక.. కేంద్ర మంత్రివర్గ విస్తరణ దిశగా కసరత్తు జరుగుతోంది. దీంతో.. ఏపీ నుంచి ఒకరికి అవకాశం దక్కనున్నట్ల తెలుస్తోంది. ఇక, సాయిరెడ్డి స్థానంలో రాజ్యసభ కు బీజేపీ అభ్యర్థి ఎంపిక కానున్నారు. ఈ సమయంలో అమిత్ షా తో చంద్రబాబు భేటీ కీలకంగా మారుతోంది.

**షా తో చంద్రబాబు** :ముఖ్యమంత్రి చంద్రబాబు యూరప్ నుంచి తిరుగు ప్రయాణంలో ఢిల్లీకి చేరకోనున్నారు. రేపు మంగళవారం దిల్లీలో పలువురు కేంద్ర మంత్రులను ముఖ్యమంత్రి చంద్రబాబు కలిసే అవకాశం ఉంది. కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షాతో పాటు, జలవ నరుల శాఖ మంత్రి, న్యాయ శాఖ మంత్రితో సీఎం భేటీ అయ్యే అవకాశం ఉంది. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలు, ప్రాజెక్టు పై కేంద్ర మంత్రులతో చర్చించనున్నారు. మే 2వ తేదీన ప్రధాని మోదీ రాష్ట్ర పర్యటనకు రాను న్నందున, సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన కీల కం కానుంది. అయితే, అమిత్ షా తో భేటీ వేళ రాజకీయ చర్చలు కీలకంగా మారనున్నాయి.

**సాయిరెడ్డి స్థానంలో** :కేంద్రంలో మంత్రివర్గ విస్తరణ దిశగా కసరత్తు జరుగుతోంది. దీనికి ముందే ఏపీ నుంచి రాజ్యసభ కు వైసీపీ మాజీ నేత సాయిరెడ్డి స్థానంలో బీజేపీ ఈ సీటు తీసుకోవాలని నిర్ణయించింది. తమ పార్టీ అభ్యర్థి గురించి చంద్రబాబుకు షా స్పష్టత ఇచ్చే అవకాశం కనిపిస్తోంది. రాజ్యసభకు సాయిరెడ్డి స్థానంలో తమిళనాడు బీజేపీ నేత అన్నామలైకు అవకాశం ఇస్తారని ఢిల్లీ బీజేపీ వర్గాల్లో పెద్ద ఎత్తున ప్రచారం సాగుతోంది. అన్నామలై ను ఏపీ నుంచి రాజ్యసభకు నామినేట్ చేసి కేంద్ర మం గా అవకాశం ఇస్తారని తెలుస్తోంది. ఇప్పుడు చంద్రబాబు పర్యటన వేళ ఏపీ నుంచి రాజ్యసభ అభ్యర్థి తో పాటుగా కేంద్ర మంత్రిగా అవకాశం ఎవరికి ఇవ్వాలని అంశం పైన చర్చించి తుది నిర్ణయం తీసుకోనున్నారు.

**కొత్తగా కేబినెట్ లోకి** :ఏపీ నుంచి టీడీపీకి చెందిన ఇద్దరు.. బీజేపీ నుంచి ఒకరు కేంద్ర మంత్రివర్గంలో ఉన్నారు. కాగా, జనసేనకు కేంద్ర మంత్రివర్గంలో అవకాశం దక్కలేదు. ఇప్పుడు విస్తరణ సమయంలో జనసేన నుంచి ఎవరికైనా అవకాశం ఇస్తారా.. లేక, టీడీపీకే మరో సీటు ఛాన్స్ దక్కుతుందా అనేది కీలకం గా మారుతోంది. అయితే, రాజ్యసభకు అన్నా మలై ఖాయమైతే ఆయనకే మంత్రి పదవి ఇస్తా రని మరో ప్రచారం సాగుతోంది. వచ్చే ఏడాది జరగనున్న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలను బీజేపీ నాయకత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకు ంటోంది. ఈ క్రమంలో ఏపీ కేంద్రంగా చంద్రబా బు తో చర్చల వేళ బీజేపీ నాయకత్వం కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం కనిపిస్తోంది.

# స్వయం ఉపాధి నిమిత్తం ఏడు కుట్టు మిషన్లు పంపిణీ




కాకినాడఏప్రియల్, 21 : కాకినాడ లయన్స్ క్లబ్ హాల్ వద్ద ఏడుగురు పేద మహిళలకు స్వయం ఉపాధి నిమిత్తం కుట్టు మిషన్లు ఉచితంగా లయన్స్ పూర్వపు జిల్లా గవర్నర్ డాక్టర్ బాదం బాలక్రిష్ణ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాలక్రిష్ణ మాట్లాడుతూ మహిళలు స్వయం సమృద్ధి సాధించేందుకు లయన్స్ క్లబ్ కాకినాడ గత 25 ఏళ్ళుగా కృషి చేస్తున్నాదని అందులో భాగంగా 42 ఏళ్ల నుంచి కుట్టు శిక్షణ కేంద్రాన్ని నడుపు చున్నారన్నారు. కుట్టు శిక్షణ పొందిన మహిళలకు చేయూతను ఇవ్వడం ఆనందకరమన్నారు. ఈ కార్యక్రమంలో డేగల రమేష్, ఎంవిఆర్ మోహన కిషోర్, పులవర్తి కుమార్, పివి సుబ్బారావు, వి రామ సుబ్రహ్మణ్యం, జగన్నాథరావు, నేరేళ్ల మురళి పాల్గొన్నారు.

## జిల్లా సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా స్వర్ణాంధ్ర 2047 డాక్యుమెంటులో జిల్లాస్థాయి ప్రణాళిక ప్రస్ఫుటంగా ఉండేలా...

# నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు మనస్సు పెట్టి పనిచేయాలి: కలెక్టర్




ఏలూరు : జిల్లా పరిషత్తు సమావేశ మందిరంలో ఉమ్మడి జిల్లా నియోజకవర్గాలు వారీగా స్వర్ణాంధ్ర ఏ 2047 విజన్ యాక్షన్ ప్లాన్ రూపొందించేందుకుగాను అధికారులకు రెండు రోజులు పాటు నిర్వహించిన వర్కుషాపులో ఉభయ జిల్లాల చీఫ్ ప్లానింగు అధికారులు,నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు, నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ సిబ్బందితో కలిసి తొలిరోజు వర్కుషాపులో ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి పాల్గొన్నారు. జిల్లా సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా స్వర్ణాంధ్ర విజన్-2047 డాక్యుమెంటు రూపొందించడంపై జిల్లా కలెక్టరు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లా వార్డు, గ్రామ సచివాలయాలు డేటా అనుగుణంగా క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజలు మనోభావాలు అనుగుణంగా యాక్షన్ ప్లాన్ కు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. స్వర్ణాంధ్ర విజన్-2047 లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో అభివృద్ధి ప్రణాళికలను రూపొందించుటలో ప్రత్యేక దృష్టి పెట్టారని ఇప్పటికే కుప్పం,పిఠాపురం,మంగళగిరి, ఉరవకొండ సహా నాలుగు నియోజకవర్గాలకు పైలట్ ప్రాతిపదికన విజన్ డాక్యుమెంట్లు ఇప్పటికే సిద్ధం చేశారని తెలిపారు.ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి, ప్రజల తలసరి ఆదాయాన్ని పెంచి పేదరికం లేని రాష్ట్రంగా తీర్చిదిద్దిటకు రాష్ట్రం ప్రభుత్వం కృషి చేస్తోందని అందుకు అనుగుణంగా యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని అన్నారు. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ కోసం విజన్, ఆర్థికాభివృద్ధికి కీలక రంగాల పరంగా దృష్టి సారించాలని అన్నారు.ప్రజల జీవన ప్రమాణాల పెంపు, సుస్థిర మరియు పర్యావరణ అనుకూలమైన వృద్ధి, యువతకు ఉపాధి అవకాశాలు ఉద్యోగ అవకాశాలు పెంపుదల, భవిష్యత్తు నైపుణ్యాలు మరియు ఉద్యోగాల కల్పనకు, శ్రామికశక్తిని ప్రోత్సహం అందించే క్రమంలో దృష్టి పెట్టాలన్నారు.మహిళా సాధికారత - సంపూర్ణ మహిళా సాధికారత సాధనకు ఉపకరించే అంశాలు, రైతుల ఆకాంక్షలు, బలహీన వర్గాల వారి జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి ప్లాన్ లో స్పష్టంగా పొందుపరచాలని అన్నారు. వికసిత్ భారత్ నేపధ్యంలో రాష్ట్రంలో స్వర్ణాంధ్ర ఏ 2047 లక్ష్యసాధన కోసం నియోజక వర్గాలు వారీగా సమర్థ వంతంమైన ప్రణాళికలు అందజేయవలసి ఉందన్నారు. ఇందులో భాగంగా రానున్న 5 యేళ్ల కాలంలో 2029 వరకు ఒక విజన్ తో కూడిన నివేదిక రూపొందించ వలసివుందన్నారు.ఇందుకు జిల్లాలోని ప్రతి శాఖ ఈ లక్ష్యసాధనలో నిర్ణయా త్మక పాత్ర పోషించవలసి వుంద న్నారు .వ్యవసాయ, ఉధ్యానవన,మత్స్య రంగాల్లో ప్రస్తుత విస్తరణ, దిగుబడులు, రానున్న రోజుల్లో అంతరసాగు విధానం, ఆదాయం పెంపు, ప్రకృతిసాగు విస్తీర్ణ పెంపు, తదితర అంశాలను ప్రణాళికలో పొందుపరచవలసి ఉందన్నారు. పాల ఉత్పత్తి పెంపుదలకు అవస రమైన అంశాలను ప్రణాళికలో పొందు పరచా లన్నారు. పారిశ్రామిక,పర్యాటక రంగ, ఫుడ్ ప్రొసెసింగు యూనిట్ల స్థాపన,వంటి అంశాలను ప్రణాళికలో జోడించాలన్నారు. 2047 నాటికి జాతీయ మరియు ప్రపంచ వేదికలపై ఆంధ్రప్రదేశ్ ఎలాంటి పాత్ర పోషించడం వంటి అంశాలపై, తలసరి ఆదాయం ఎలా పెంచాలి తదితర అంశాలు పొందుపరచి విజన్ డాక్యుమెంటు రూపొందించాలని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అన్నారు. ఈ వర్కుషాపులో ఉమ్మడి జిల్లాల ముఖ్య ప్రణాళిక అధికారులు సి.హెచ్. వాసుదేవరా వు,కె.శ్రీనువాస రావు,విశ్రాంత జాయింటు డైరెక్టరు మరియు సీనియరు ఎకనామిక్ సలహాదారులు డి.వి.వి. సీతాపతిరావు, నియోజక వర్గాల ప్రత్యేక అధికారులు,వివిధ శాఖల అధికారులు, సివిఏపి సిబ్బంది, ప్లానింగు టెక్నికల్ సలహాదారులు జి.దుర్గాప్రసాదు, డి.రామనాథ రెడ్డి,కె.రామ్ కిరణ్,తదితరులు పాల్గొన్నారు.

# విభేదాలకు స్వస్తి పలికి.. ఏకం కండి!

న్యూఢిల్లీ : కుల భేదాలకు స్వస్తి పలకాలని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భగవత్ హిందూ సమాజానికి పిలుపునిచ్చారు. అలీగఢ్‌లో ఐదు రోజుల పర్యటనలో ఉన్న ఆయన అక్కడ జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు.ఒకే గుడి, ఒకే బావి, ఒకే శ్వశ్మాన వాటిక అనే సూత్రానికి అందరూ కట్టుబడి ఉండాలన్నారు. దీన్ని పాటిస్తూ సామాజిక సామరస్యానికి కృషి చేయాలని మోహన్ భగవత్ కోరారు.ప్రపంచ వ్యాప్తంగా శాంతి సాధించడానికి ముందుగా భారత్ సామాజిక ఐక్యత సాధించడం కీలకమని మోహన్ భగవత్ వ్యాఖ్యానించారు. హిందూ సమాజానికి పునాదిగా భావించే విలువలు, సంప్రదాయం, సాంస్కృతిక విలువలు, నైతిక సూత్రాల పేరుతో ఆ చీకటి లోయల లోతుల్లో పాతుకుపోయిన ఈ సమాజ ఆలోచన తీరును నిర్మూలించాలన్నారు.కుల భేదాలకు స్వస్తి పలకాలని మోహన్ భగవత్ పిలుపునిచ్చారు. నైతిక విలువలు పాటిస్తూ సమాజంలోని అన్ని వర్గాలను కలుపుకుని పోవాలన్నారు. ఎలాంటి భేదాలు చూపకుండా అన్ని వర్గాల వారిని ఇళ్లలోకి ఆహ్వానించాలన్నారు. అట్టడుగు స్థాయిలో సామరస్యం, ఐక్యతను వ్యాప్తి చేయాలన్నారు.సంస్కారం అనే పునాదిపై నుంచి కుటుంబం, దాని విలువలు రూపు దిద్దుకున్నాయని మోహన్ భగవత్ తెలిపారు. ఇది సమాజంలో ప్రాథమిక యూనిట్‌గా ఉంటోందన్నారు. జాతీయవాదం, సామాజిక ఐక్యత పునాదులను మరింత బలోపేతం చేసేందుకు అన్ని పండుగను సామూహికంగా నిర్వహించడం ఎంతో ముఖ్యమని మోహన్ భగవత్ వ్యాఖ్యానించారు.కాగా, ఈ సంవత్సరం విజయదశమి నుంచి



ప్రారంభమయ్యే ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల సన్నాహాల్లో భాగంగా ఆర్ఎస్ఎస్ భగవత్ శతాబ్ది ఉత్సవాలకు సన్నాహాల సందర్శన పూర్తయ్యాయి. ఇందులో బ్రజ్ ప్రాంతంలోని ఆర్ఎస్ఎస్ ప్రచారకులతో ఆయన క్రమం తప్పకుండా సమావేశాలు కూడా ఉన్నాయి. సంస్థాగత నిర్మాణాన్ని బలోపేతం చేయడం, భవిష్యత్తులో జాతీయ స్థాయిలో జరగబోయే కార్యక్రమాల రూపురేఖలపైనా ఆయన చర్చించారు. మోహన్ భగవత్ ప్రస్తుతం అలీఘర్‌లో ఐదు రోజుల పర్యటనలో ఉన్నారు. ఈ సందర్భంగా, ఆయన వివిధ శాఖలలోని స్వచ్ఛంద సేవకులను ఉద్దేశించి ప్రసంగించారు ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్.

## సై అంటే సై అంటున్న బీజేపీ-ఎంఐఎం.. 22 ఏళ్ల తర్వాత ఎమ్మెల్సీ స్థానానికి ఎన్నిక!



హైదరాబాద్: 22 ఏళ్ల తర్వాత ఎమ్మెల్సీ స్థానానికి ఎన్నిక జరుగుతుండటంతో అందరి చూపు ఇప్పుడే గ్రేటర్ వార్ వైపేనే నెలకొంది. బలాబలాల్లో మజ్లిస్‌కు మొగ్గు ఉన్నా.. వార్ వన్ సైడ్ కాదంటోంది భారతీయ జనతా పార్టీ. ఇంతకీ ఎంఐఎం వర్సెస్ బీజేపీ పోరులో ఫలితం ఎలా ఉండబోతోంది? గాలిపటాన్ని అడ్డుకునేందుకు కమలం ముందున్న దారేది? అన్నదీ తెలంగాణ వ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది.హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీలో 22ఏళ్లుగా మజ్లిస్ పార్టీ ఏఐఎంఐఎం పార్టీకే ఏకగ్రీవం. కానీ ఇప్పుడలా కుదరదంటూ బరిలోకి దిగింది భారతీయ జనతా పార్టీ. పాతబస్తీపై పట్టున్న మజ్లీస్‌కు వ్యతిరేకంగా బీజేపీ నిలబడింది. దీంతో హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల పోటీ రసవత్తరంగా మారింది. దాదాపు 22 ఏళ్ల తర్వాత ఏప్రిల్ 23వ తేదీన ఎన్నిక జరగనుంది.హైదరాబాద్ జిల్లా పరిధిలో జరిగే లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నిక కావడంతో బలాబలాలను పరిగణలోకి తీసుకుని కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు తమ అభ్యర్థులను నిలబట్టలేదు. మెజారిటీ మెంబర్స్ ఉన్న ఎంఐఎం అభ్యర్థి ఎన్నిక ఏకగ్రీవం అనుకున్న తరుణంలో సెకెండ్ హయ్యేస్ట్ మెజారిటీ ఉన్న బీజేపీ బరిలో దిగడంతో ఎన్నికల ఓటింగ్ అనివార్యమైంది. ఎంఐఎం తరపున మీర్జా రియాజ్ ఉల్ హసన్ ఎఫెండి, బీజేపీ తరపున గౌతమ్ రావు అభ్యర్థులుగా పోటీ పడుతున్నారు.ఈ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికకు మొత్తం 112 ఓట్లు ఉండగా.. అందులో 81 మంది కార్పొరేటర్లు, 31 మంది ఎక్స్ అఫీషియో సభ్యులు ఉన్నారు. మజ్లిస్ పార్టీకి 40 మంది కార్పోరేటర్లు, 9 మంది ఎక్స్ అఫీషియో సభ్యులతో 49 ఓట్ల బలం ఉంది. బీజేపీకి 19 మంది కార్పొరేటర్లు 6 మంది ఎక్స్ అఫీషియో సభ్యులతో కలిపి 25 మంది , బీఆర్ఎస్ కు 15o9 కలిపి 24. కాంగ్రెస్ 7o7 తో 14 సభ్యుల సంఖ్యాబలం ఉన్నాయి. ఎక్స్ అఫీషియో సభ్యుల్లో ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఉన్నారు. ఇప్పటికే పోలింగ్‌కు దూరంగా ఉండాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయం తీసుకుంది. కాంగ్రెస్ పార్టీ ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన చేయకపోయినప్పటికీ, ఎంఐఎంకు మద్దతు తెలుపుతుందని ఆ పార్టీ ఆశాభావంతో ఉంది. నామినేషన్ నాడే తమ గెలుపు లాంఛనం అంటూ ఎంఐఎం అభ్యర్థి ధీమా వ్యక్తం చేశారు.గెలుపు కోసం కావాల్సిన సరైన సంఖ్యాబలం లేకున్నా.. బల్దియాపై పట్టు బిగించేందు కాషాయనేతలు పోటీ చేయాలని నిర్ణయం తీసుకున్నారు. అంతేకాదు కాంగ్రెస్, బీఆర్ఎస్ జట్టుగా ఎంఐఎంకు సహకరిస్తున్నాయని ప్రజలకు ప్రూవ్ చేయడం తమ లక్ష్యమని బీజేపీ నేతలు చెబుతున్నారు. మరోవైపు హైదరాబాద్ మహానగరంలో ఎంఐఎం ఆగడాలకు వ్యతిరేకంగా ప్రజలు బీజేపీ గెలుపును కోరుకుంటున్నారని, అందుకనుగుణంగా బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్పోరేటర్లు కూడా తమకు ఓటేస్తారని బీజేపీ అభ్యర్థి గౌతం రావు అంటున్నారు. జాతీయ వాదానికి, జాతీ విద్రోహులకు జరుగుతున్న ఈ ఎన్నికల్లో డెఫినెట్ గా ఆయా పార్టీలను కాదని కార్పొరేటర్లు తనకు ఓటేస్తారని గౌతమ్ రావు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికలు ఏ ఎవైనా గెలుపోటములు లెక్కచేయకుండా పోటీ చేసే పార్టీ బీజేపీ అని.. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో అధికారంలోకి వస్తామని ఆయన అన్నారు.హైదరాబాద్ లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కమలనాథులు.. గట్టిగానే కసరత్తు చేస్తున్నారు. పోలింగ్ నాటికి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ఝలక్ ఇచ్చేలా తమకు ఉన్న 25 ఓట్ల కంటే అదనంగా ఓట్లు సాధిస్తామని అంటున్నారు. మరోవైపు ఇతర పార్టీల కార్పొరేటర్లు, ఎమ్మెల్యేలతో మాట్లాడి ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నట్లు తెలుస్తోంది. ఒకవేళ బీజేపీ పార్టీలోకి వస్తామన్న కార్పొరేటర్లకు పొలిటికల్ కేరీర్ గ్యారంటీ కూడా ఇస్తున్నట్లు సమాచారం. దీంతో చివరి క్షణం వరకు బీజేపీ ప్లాన్ ఎంతమేరకు వర్క్ అవుట్ అవుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. గాలిపటం విజయుబావుట ఎగురవేస్తుందా.. లేక నిజంగానే ఏదైనా మిరాకిల్ జరిగి కమలం వికసిస్తుందా వేచి చూడాలి..!

## గూగుల్‌లో మళ్లీ ఊచకోత.. డేంజర్ జోన్లో బెంగళూరు, హైదరాబాద్! వేలాది ఉద్యోగాలు ఉఫ్..

న్యూఢిల్లీ : ప్రపంచ వ్యాప్తంగా గూగుల్ సంస్థల్లో లేఆఫ్‌లు కొనసాగుతున్నాయి. తాజాగా భారత్లో మరో రౌండ్ తొలగింపులకు సిద్ధమవుతోంది. ఈసారి ఉద్యోగాల కోతలు భారీగానే ఉండనున్నట్లు సమాచారం. ప్రధానంగా హైదరాబాద్, బెంగళూరులోని గూగుల్ కార్యాలయాలలో ఈ లేఆఫ్‌లు ఉండబోతున్నట్లు తెలుస్తోంది. అయితే భారత్‌లో దీని ఉద్యోగుల తొలగింపులను గూగుల్ అధికారికంగా ధృవీకరించనప్పటికీ బిజినెస్ స్టాండర్డ్ నివేదిక ప్రకారం ఉద్యోగుల తొలగింపు ప్రక్రియ వచ్చే వారంలోనే ప్రారంభం కావచ్చని పేర్కొంది. గూగుల్ ప్లాట్‌ఫారమ్‌లు, డివైజెస్ డివిజన్‌లో తాజాగా జరిగిన రీకన్‌స్ట్రక్షన్ తర్వాత తాజా వార్తలు వెలువడ్డాయి. దీని ఫలితంగా ప్రపంచవ్యాప్తంగా గూగుల్ సంస్థల్లో పనిచేస్తున్న వందలాది మంది ఉద్యోగులపై వేటు పడనుంది. ఆండ్రాయిడ్, పిక్సెల్, క్రోమ్ బ్రౌజర్‌ను నిర్వహిస్తున్న తన ప్లాట్‌ఫామ్స్ అండ్ డివైజెస్ యూనిట్‌లో వందలాది మందికి ఉద్వాసన పలికేందుకు సిద్ధమైంది.అయితే భారత్‌లో గూగుల్ కొంచెం ఎక్కువగానే ఈ విషయంపై దృష్టి సారించినట్లు నివేదిక వెల్లడించింది. ముఖ్యంగా ఇంజనీరింగ్ విభాగంపై ఫోకస్ పెట్టింది. ప్రత్యక్ష తొలగింపులకు బదులుగా హైదరాబాద్, బెంగళూరు క్యాంపస్‌లలో సాంకేతిక స్థానాల్లో ఉన్న ఉద్యోగులపై వేటు పడనుంది. కంపెనీ అంతర్గత నిర్మాణంలో విస్తృత మార్పుల మధ్య గూగుల్ కొత్త తొలగింపులు చేపట్టింది. గత ఏడాది గూగుల్ తన ప్లాట్‌ఫామ్‌లు, పరికరాల బృందాలను విలీనం



చేసింది. 2024లో ఆండ్రాయిడ్, పిక్సెల్ విభాగాలను విలీనం చేసిన తర్వాత ఈ ఏడాది ప్రారంభంలోనే అమెరికాలోని ఉద్యోగుల కోసం స్వచ్ఛంద పదవీ విరమణ ప్రకటించింది. ఫిబ్రవరిలో గూగుల్ క్లౌడ్ విభాగం నుంచి ఉద్యోగులను తొలగించింది. కంపెనీ నుంచి స్వచ్ఛందంగా నిష్క్రమించడానికి జనవరిలో ఉద్యోగులకు బైఅవుట్ ఆప్షన్ ఇచ్చినట్లు గూగుల్ కూడా ధృవీకరించింది.అనేక ఇతర ప్రధాన సాంకేతిక సంస్థల మాదిరిగానే గూగుల్ కూడా మారుతున్న డిజిటల్ ఆర్థిక వ్యవస్థను నావిగేట్ చేస్తోంది. ఉత్పాదక ఊూ×% పెరుగుదల, అధిక ప్రాధాన్యత గల వ్యాపార రంగాలతో ఖర్చును తగ్గించుకోవడానికి గూగుల్ చర్యలకు ఉపక్రమించింది. ఈ ఒత్తిళ్లు టెక్ కంపెనీలు, స్టార్టప్‌లు పనితీరు ఆధారిత మూల్యాంకనాలు, బృంద ఏకీకరణలు, వ్యయ సామర్థ్యాన్ని లక్ష్యంగా చేసుకుని వ్యూహాత్మక పునర్వ్యవస్థీకరణలను స్వీకరించడానికి దారితీశాయి. లేఆఫ్ డాట్ ఎఫ్‌వైఐ ప్రకారం.. 2025 ప్రారంభం నాటికి ప్రపంచవ్యాప్తంగా 108 కంపెనీలలో 28 వేల మందికి పైగా టెక్ కార్మికులు ఉపాధి కోల్పోయారు. గూగుల్, మెటా, మైక్రోసాఫ్ట్, అమెజాన్ వంటి ప్రధాన కంపెనీల్లో ఈ లేఆఫ్‌లు చోటుచేసుకున్నట్లు వెల్లడించింది. మైక్రోసాఫ్ట్ మే 2025 నాటికి కొత్తగా మరికొంత మంది ఉద్యోగులపై వేటుకు సిద్ధమైనట్లు వార్తలు వస్తున్నాయి.కంపెనీ మిడిల్-మేనేజ్‌మెంట్ పాత్రల నుంచి ఉద్యోగులను తగ్గించాలని, ఇంజనీర్ల నిష్పత్తిని నాన్-టెక్నికల్ సిబ్బందికి పెంచాలని యోచిస్తున్నట్లు సమాచారం. మరోవైపు మైక్రోసాఫ్ట్ భద్రతా విభాగం కూడా దాని ఇంజనీర్-టు-మేనేజర్ నిష్పత్తిని గణనీయంగా పెంచడానికి కసరత్తు చేస్తుంది. ప్రస్తుత 5.5:1 నుంచి 10:1కి పెంచడానికి లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిసింది. 80 లేదా అంతకంటే తక్కువ పనితీరు రేటింగ్ ఉన్న ఉద్యోగులను తొలగించే అవకాశం ఉంది. ఇక భారత్ గూగుల్ ఉద్యోగాల కోత ఇదేం మొదటిసారి కాదు. 2023లో ఈ కంపెనీ ప్రపంచవ్యాప్తంగా సుమారు 12 వేల మంది ఉద్యోగులను తొలగించింది. అంటే దాని ఉద్యోగులలో దాదాపు 6 శాతం అన్నమాట.

## ఇంటర్ ఫెయిల్ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు.. పరీక్షలు ఎప్పట్నుంచంటే?



అమరావతి : రాష్ట్రంలో ఇటీవల ఇంటర్ వార్షిక పరీక్షల ఫలితాలు వెల్లడించిన సంగతి తెలిసిందే. ఈ పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులకు మే 12 నుంచి ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించబోతున్నట్లు ఏపీ ఇంటర్ బోర్డు ఇప్పటికే ప్రకటించింది. ఈ క్రమంలో ఆదర్శ పాఠశాలల్లో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో అనుత్తీర్ణులైన విద్యార్థులు, తక్కువ మార్కులు వచ్చిన వారికి ప్రత్యేక వేసవి కోచింగ్ తరగతులు నిర్వహించాలని పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ విజయరామరాజు ఆదేశాలు జారీ చేశారు. ఆదివారాలతో సహా అన్ని రోజుల్లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు ఈ తరగతులు నిర్వహించాలని సూచించారు. ఆదర్శ పాఠశాలలకు అనుసంధానమైన కేజీబీవీ టైప్ 4 వసతిగృహాలను కొనసాగించాలని తెలిపారు. ఆదర్శ పాఠశాల్లో ఇంటర్ మొదటి సంవత్సరంలో 66 శాతం, ద్వితీయ సంవత్సరంలో 82 శాతం ఈ ఏడాది ఉత్తీర్ణత నమోదైంది.కాగా ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు మే 12 నుంచి మే 20 వరకు ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నారు. వీరికి ప్రాక్టికల్ పరీక్షలు మే 28 నుంచి జూన్ 1 వరకు జరగనున్నాయి. ఎథిక్స్ అండ్ హ్యూమన్ వ్యాల్యూస్ పరీక్ష జూన్ 4న, పర్యావరణ విద్య జూన్ 6న నిర్వహించనున్నారు.2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎస్సీ గురుకుల జూనియర్ కాలేజీల్లో ప్రవేశ పరీక్ష, ఎలాంటి ఫీజు లేకుండానే అడ్మిషన్లు కల్పించాలని నిర్ణయించారు. పదో తరగతిలో వచ్చిన మార్కుల మెరిట్ ఆధారంగానే సీట్లు కేటాయించనున్నారు. దీంతో అన్ని గురుకుల కాలేజీల్లో ప్రవేశానికి ఏప్రిల్ 22 నుంచి మే 15 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 268 ఎస్సీ గురుకుల జూనియర్ కాలేజీలుండగా.. వీటిల్లో 20వేల వరకు సీట్లు అందుబాటులో ఉన్నాయి. వీటిలో 50 శాతం ఎస్సీ గురుకులాల్లో టెన్త్ పూర్తిచేసిన విద్యార్థులకు కేటాయిస్తారు. మిగిలిన 50 శాతం సీట్లను ప్రభుత్వ పాఠశాలలు, ఇతర స్కూళ్లలో చదువుకున్న విద్యార్థులకు కేటాయిస్తారు.

## కల్తీ ఇంజిన్ ఆయిల్‌కి పెద్ద కంపెనీ స్టిక్కర్! వామ్మో ఇది మామూలు మోసం కాదు రా స్వామి..!

హైదరాబాద్: నకిలీ ఇంజిన్ ఆయిల్ తయారుచేసి దానికి పెద్ద పేరున్న కంపెనీ పేరు వేసి అక్రమంగా సంపాదిస్తున్న నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. కమిషనర్ టాస్క్ ఫోర్స్, సౌత్ జోన్ టీమ్ మీర్‌చౌక్ పోలీసులతో కలిసి నిందితుడిని అరెస్టు చేసి అతని వద్ద నుంచి 710 లీటర్ల నకిలీ ఇంజిన్ ఆయిల్, ఇతర సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. దీని మొత్తం విలువ దాదాపు రూ.3 లక్షల వరకు ఉంటుందని అంచనా వేశారు. ఈ మేరకు ఇలా అక్రమంగా సంపాదిస్తూ జనాలకు కల్తీ వస్తువులు అమ్ముతూ మోసం చేస్తున్న ముఠాలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళితే..కాస్ట్రోల్ యాక్టివ్ ఇంజిన్ ఆయిల్ లేబుల్స్ అతికించి నకిలీ ఇంజిన్ ఆయిల్ తయారీ, అమ్మకంలో పాలుపంచుకున్న షేక్ ఖయ్యూమ్ అనే నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. కమిషనర్ టాస్క్ ఫోర్స్, సౌత్ జోన్ బృందం మీర్‌చౌక్ పోలీసులతో కలిసి పక్కా సమాచారం మేరకు నకిలీ ఇంజిన్ ఆయిల్ గోడౌన్‌పై దాడి చేశారు. నిందితుడు నూర్ ఖాన్ బజార్‌లోని తన గోడౌన్ నుంచి అక్రమంగా కాస్ట్రోల్ ఇంజిన్ ఆయిల్ లేబుల్స్ అతికించి డూప్లికేట్ ఇంజిన్ ఆయిల్ తయారు చేసి దుకాణాలకు పంపిణీ చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. తద్వారా అక్రమ రీతిలో సులభంగా డబ్బు సంపాదించడానికి అలవాటు పడ్డాడు. ఈ మేరకు అడిషనల్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ అందె శ్రీనివాస రావు కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను తెలిపారు.నిందితుడు షేక్ ఖయ్యూమ్ హైదరాబాద్‌లో పుట్టి పెరిగాడు. స్థానికంగా బేగం బజార్ ప్రాంతంలో ఉంటున్నాడు. ఏడో తరగతి వరకు చదువు పూర్తి చేశాడు. మొదట్లో



టెంపో వెహికల్ మెకానిక్‌గా పని చేశాడు. తర్వాత అతను నాంపల్లిలోని ఆటోమొబైల్ షాపులో లేబర్‌గా పని చేసి ఆటోమొబైల్ రంగంలో ప్రావీణ్యం సంపాదించాడు. దీంతో పాటు ఖయ్యూమ్ ఆటో కూడా తోలుతూ కొన్నేళ్లు జీవనం సాగించాడు. కానీ అతనికి ఈ సంపాదన సరిపోయేది కాదు. అతని సంపాదన తన కుటుంబాన్ని నడిపించడానికి చాలకపోవడంతో ఎలాగైనా అక్రమ దారిలో డబ్బు సంపాదించాలని, అందుకు మెరుగైన మార్గం ఏంటని ఆలోచించాడు. ఈ క్రమంలోనే మార్కెట్లో డిమాండ్ ఉన్న కాస్ట్రోల్ ఇంజిన్ ఆయిల్ లేబుల్‌లను అతికించి నకిలీ ఇంజిన్ ఆయిల్‌ను విక్రయించాలని ప్లాన్ చేసుకున్నాడు.దాదాపు 5 నెలల క్రితం అతను నూర్ ఖాన్ వద్ద అద్దెకు ఓ గోడౌన్ తీసుకుని ఇంజిన్ ఆయిల్ వ్యాపారానికి సంబంధించి అన్ని ముడి పదార్థాలను సేకరించాడు. కాస్ట్రోల్ యాక్టివ్ ఇంజిన్ ఆయిల్ లేబుల్‌లు, బార్ కోడ్‌లు మొదలైన వాటిని సరిగ్గా అతికించి నకిలీది అని తెలియకుండా ఎలా వ్యాపారం సాగించాలో తెలుసుకున్నాడు. ఇంజిన్ ఆయిల్‌ను ఉత్పత్తి చేసి మార్కెట్లో కాస్ట్రోల్ ఇంజిన్ ఆయిల్ రేటు రూ.425 ఉండగా.. దాన్ని స్థానికంగా ఉన్న దుకాణాలకు అతి తక్కువ ధర రూ.220కే సరఫరా చేశాడు. ఈ విధంగా అక్రమంగా డబ్బు సంపాదిస్తూ జనాలను బురిడీ కొట్టిస్తూ వ్యాపారం సాగించాడు.అక్రమ ఇంజిన్ ఆయిల్ అమ్మకాలపై పక్కా సమాచారం మేరకు సౌత్ జోన్ టాస్క్ ఫోర్స్, హైదరాబాద్ మీర్‌చౌక్ పోలీసులతో కలిసి నూర్ ఖాన్ బజార్‌పై దాడి చేసి నిందితుడు షేక్ ఖయ్యూమ్ ను అరెస్టు చేసి, గోడౌన్ నుంచి మొత్తం సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న సామాగ్రి 480 లీటర్ల నకిలీ కాస్ట్రోల్ ఇంజిన్ యాక్టివ్ ఆయిల్ కార్టన్లు, ఆరు పసుపు రంగు ఆయిల్ బారెల్స్ 30 లీటర్లు, 340 ఖాళీ పెట్టెలు, 340 కాస్ట్రోల్ యాక్టివ్ లేబుల్స్ స్టిక్కర్లు, 340 కాస్ట్రోల్ యాక్టివ్ క్యాప్స్, 340 కాస్ట్రోల్ బార్‌కోడ్ స్కానర్, ఒక బ్లూ డ్రమ్ కలర్ 50 లీటర్లు, ఒక ఐరన్ బాక్స్, 710 లీటర్ల నకిలీ కాస్ట్రోల్ ఆయిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఇన్‌స్పెక్టర్ ఎస్.రాఘవేంద్ర, ఎస్ఐలు కె.నర్సిములు, ఎం. మహేష్, జి. ఆంజనేయులు, ఎన్. నవీన్ అండ్ టాస్క్ ఫోర్స్ సిబ్బందితో పాటు మీర్‌చౌక్ పోలీసుల పర్యవేక్షణలో ఈ దాడి జరిగింది. నిందితుడిని, స్వాధీనం చేసుకున్న సామాగ్రిని తదుపరి దర్యాప్తు కోసం హైదరాబాద్ మీర్‌చౌక్ పీఎస్ ఎస్‌హెచ్‌ఓకు అప్పగించారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# జగన్ గురూజీకి టీటీడీ డెడ్‌లైన్- ఇక కనుమరుగు..!

అమరావతి: తిరుమల కేంద్రంగా కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. తిరుమలలో విశాఖ శారద పీఠానికి టీటీడీ నోటీసులు జారీ చేసింది. 15 రోజుల్లోపు మఠం మొత్తాన్ని ఖాళీ చేసి తనకు అప్పగించాలని పేర్కొంది. కొండపై నిబంధనలకు విరుద్ధంగా స్థలాన్ని ఆక్రమించి అక్రమ కట్టడాలు నిర్మించారని టీటీడీ గతంలో షోకాజ్ నోటీసులు జారీ చేసారు. దీని పైన నిర్వాహకులు కోర్టును ఆశ్రయించారు. కోర్టు తీర్పు మేరకు 15 రోజుల్లోపు మఠాన్ని ఖాళీ చేసి అప్పగించాలని అధికారులు నోటీసుల్లో స్పష్టం చేసారు.తిరుమలలో శారదా పీఠం నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణం చేయటంతో.. 15 రోజుల్లో ఖాళీ చేసి మఠాన్ని అప్పగించాలని టీటీడీ స్పష్టం చేసింది. ఈ మేరకు అధికారులు తాజాగా మఠం ప్రతినిధులకు నోటీసులు జారీ చేసారు. దాదాపు 20 వేల చదరపు అడుగుల్లో శారదాపీఠం అక్రమ నిర్మాణాలు చేపట్టినట్లు టీటీడీ ఆరోపిస్తోంది. అవసరమైతే భవనాన్ని కూల్చేందుకు కూడా సిద్ధంగా ఉన్నామని తొలుత ప్రకటించినా.. భవనాన్ని స్వాధీనపరుచుకుని వేరే అవసరాలకు వినియోగించుకోవాలని భావిస్తోంది. తొలుత ఈ అంశం పైన మఠం నిర్వాహకులు హైకోర్టును ఆశ్రయించగా కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. అనుమతులు లేకుండా చేపట్టిన నిర్మాణాలను ఉపేక్షించడానికి వీల్లేదని ఉన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది.అటువంటి భవనాల నిర్మాణాల కూల్చివేతకు ఆదేశాలు ఇస్తామని వెల్లడించింది. ఇటు, విశాఖ శారదాపీఠం నిర్మించిన భవన నిర్మాణాలను క్రమబద్ధీకరించాలన్న అభ్యర్థనను ప్రభుత్వం తిరస్కరించింది. విశాఖలో కేటాయించిన భూముల రద్దుతో



పాటు తాజా నిర్ణయంతో శారదాపీఠానికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. తాజాగా టీటీడీ 15 రోజుల డెడ్ లైన్ తో నోటీసుల జారీ చేయటంతో మాజీ సీఎం జగన్ కు గురువుగా ప్రచా రంలో ఉన్న స్వామి స్వరూపా నందేంద్రకు ఎదురు దెబ్బ గా చెబుతు న్నారు. ఇక, ఇప్పుడు టీటీడీ నోటీసుల పైన మఠం నిర్వాహకులు తదుపరి స్పందన ఏంటనేది స్పష్టత రావాల్సి ఉంది.

# రూ 105కే ఆ బ్రాండ్ మద్యం, ఎక్సైజ్ కొత్త ప్రతిపాదన - ధరల పెంపు వేళ..!



అమరావతి: మద్యం అమ్మకాల విషయంలో ఎక్సైజ్ శాఖ కొత్త ప్రతిపాదనలు సిద్దం చేస్తోంది. గత ఆర్దిక సంవ త్సరంలో రికార్డు స్థాయిలో లిక్కర్ ఆదాయం వచ్చింది. అంతకంటే ఎక్కువగా ప్రస్తుత ఆర్దిక సంవ త్సరంలో ఆదాయం దక్కించుకునేందుకు పలు మార్గాలు అన్వేషిస్తోంది. మందుబాబులను ఆకట్టుకునేలా.. ధరలను తగ్గించే ఫార్ములా సిద్దం చేసింది. అందులో భాగంగా బ్రాండెడ్ మద్యం మార్కెట్ లోకి తీసుకొస్తూనే.. కొత్త తరహా అమ్మకాలకు కసరత్తు చేస్తోంది. తాజా ప్రతిపాదనల మేరకు క్వార్టర్ మద్యం ధర పైన చేసిన ప్రతిపాదనకు ఆమోదం దక్కాల్సి ఉంది.

**కొత్త మార్గాల్లో అమ్మకాలు**

మందుబాబులకు మందు మరింత సులభంగా అందనుంది. తక్కువ ధరలకే మద్యం అందు బాటు లోకి తెచ్చేలా రంగం సిద్దమైంది. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ అంచనాలకు మించి మద్యం అమ్మకాలు సాగుతున్నాయి. ఖజనాను నింపుతున్నాయి. ఇదే సమయంలో మరింత కొత్త ఆలోచన లతో అమ్మకాలు పెంచుకునేందుకు ఎక్సైజ్ శాఖ సిద్దం అవుతోంది. అందులో భాగంగా ప్రస్తుతం అందుబాటులో ఉన్న బ్రాండ్లకు అదనంగా కొత్త బ్రాండ్లను పరిచయం చేస్తోంది. దీంతో, పాటుగా అమ్మకాల్లో మార్పులకు ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. ఫలితంగా ధరలు తగ్గనున్నాయి. తాజాగా ఎక్సైజ్ శాఖ కర్ణాటక తరహాలో రాష్ట్రంలో టెట్రా ప్యాకెట్లలో మద్యం ఇకఅందుబాటులోకి రానుంది. ఫ్రూట్ జ్యూస్ తరహాలో మద్యం ప్యాకెట్లను జేబులో పెట్టుకుని తీసుకెళ్లేలా 60 ఎంఎల్, 90 ఎంఎల్, 180 ఎంఎల్‌ల ప్యాకెట్లను అమ్మడానికి సిద్ధం చేస్తున్నారు.

**ఉత్పత్తి వ్యయం తగ్గేలా**

సీసాలో దొరుకుతున్న మద్యం కంటే.. టెట్రా ప్యాకెట్లలో తక్కువ ధరకు లభించనుంది. రాష్ట్రంలో ఇప్పుడు క్వార్టర్ చీఫ్ లిక్కర్ ధర రూ.120గా ఉంది. అదే మద్యం టెట్రా ప్యాకెట్లలోకి మారితే రూ.100లకు లభించే అవకాశం ఉందని ఎక్సైజ్ శాఖ అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే ప్రతిపాదనలను ఎక్సైజ్ శాఖ అధికారులు ప్రభుత్వానికి పంపారు. ప్రభుత్వ ఆమోదం తర్వాత రాష్ట్రంలో టెట్రా ప్యాకెట్లలో మద్యం విక్రయాలు జరగనున్నాయి. టెట్రా ప్యాకెట్లలో రాష్ట్రంలో 2620 వైన్ షాపులు, 1117 వరకు బార్లున్నాయి. వీటికి దేశ విదేశాలకు చెందిన 55 కంపెనీల ద్వారా మద్యం సరఫరా అవుతుంది. కర్ణాటకలో మెక్‌డొవెల్స్ నంబర్ వన్ అనే కంపెనీ 90శాతం టెట్రా ప్యాకెట్లలో విక్రయాలు జరుపుతోంది. అదే విధానాన్ని రాష్ట్రంలో విక్రయించడానికి ముందుకొచ్చింది.

**రూ 105 కే క్వార్టర్**

ప్రస్తుతం సరఫరా చేస్తున్న క్వార్టర్ బాటిల్స్ స్థానంలో టెట్రా ప్యాకెట్లను అందుబాటులోకి తీసుకొస్తామని ... దీని వల్ల ఖర్చు తగ్గడంతో పాటు ప్రభుత్వానికి, వినియోగదారుడు, కంపెనీకు కలిగే ప్రయోజనాల గురించి ఆ శాఖ అధికారులతో చర్చించారు. రూ 105 కే క్వార్టర్ మద్యం కర్ణాటకలో 90 ఎంఎల్, 180 ఎంఎల్ ప్యాకెట్లు విక్రయిస్తుండగా, తెలంగాణలో వీటితోపాటు 60 ఎంఎల్ ప్యాకెట్లు కూడా తేవాలని ప్రతిపాదించారు. సీసా మద్యంతో పోల్చినప్పుడు టెట్రా ప్యాకెట్ మద్యం మందుబాబులకు రూ.10 నుంచి రూ.15 తకువ ధరకే లభిస్తుంది. రాష్ట్రంలో ప్రస్తుతం క్వార్టర్ చీప్ లికర్ ధర రూ.120 ఉన్నది. ఇదే మద్యం టెట్రా ప్యాక్‌లోకి మారితే రూ.105కే లభిస్తుందని ఎక్సైజ్ శాఖ అధికారులు చెప్తున్నారు. ఈ లెక్కన మందుబా బులకు ఒక క్వార్టర్ మద్యం మీద రూ.15 మేర మిగులు తుందని వివరిస్తున్నారు. ఈ టెట్రా ప్యాకెట్ అమ్మకాల పైన ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

# పసిడి ధరల మోత: మళ్లీ భగ్గుమన్న రేట్లు.. లక్షకు చేరువలో తులం బంగారం !



అమరావతి: బంగారం ధరలు మరోసారి భగ్గుమన్నాయి. సామాన్యుడు కొనాలంటేనే భయపడేలా పసిడి ధరలు పరుగులు పెడుతున్నాయి. ఏకంగా ఆకాశమే హద్దు అన్నట్లు దూసుకుపోతూ, కొనుగోలుదారులకు చుక్కలు చూపిస్తున్నాయి. పెళ్లిళ్ల సీజన్ లేదా పెట్టుబడి కోసం బంగారం కొనాలనుకునేవారికి ఈ ధరల పెరుగుదల తీవ్ర నిరాశను కలిగిస్తోంది.

గ్రాము బంగారం ధరల ఎంతంటే:

సోమవారం (ఏప్రిల్ 21, 2025) నాటి మార్కెట్ ధరల ప్రకారం, 22 క్యారెట్ల బంగారం ధర గ్రాముకు రూ. 70 పెరిగి, రూ. 9,020కి చేరింది. అదేవిధంగా, 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం ధర గ్రాముకు రూ. 77 పెరిగి, రూ. 9,840 వద్ద ట్రేడవుతోంది.తులం (10 గ్రాములు) బంగారం విషయానికి వస్తే, పెరుగుదల మరింత స్పష్టంగా కనిపిస్తోంది. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర ఏకంగా రూ. 700 పెరిగి రూ. 90,200 మార్కును తాకింది. ఇక 24 క్యారెట్ల మేలిమి బంగారం ధర 10 గ్రాములకు రూ. 770 పెరిగి, రూ. 98,400 అనే రికార్డు స్థాయికి చేరువైంది. లక్ష రూపాయల మార్కుకు అతి చేరువలో 24 క్యారెట్ల బంగారం ధర ఉండటం ఆందోళన కలిగిస్తోంది.

ప్రధాన నగరాల్లో గోల్డ్ ధరల తీరు:

హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం, బెంగళూరు, భువనేశ్వర్, కోయంబత్తూరు, చెన్నై, ముంబై నగరాల్లో ఇంచుమించు ఒకే ధర కొనసాగుతోంది. ఈ నగరాల్లో 24 క్యారెట్ల బంగారం ధర గ్రాము రూ. 9,835 గా ఉండగా, 22 క్యారెట్ల ధర రూ. 9,015 గా ఉంది. తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాల్లో ఇదే ధర కొనసాగుతోంది.దేశ రాజధాని ఢిల్లీతో సహా కోల్‌కతా, అమృత్‌సర్, అయోధ్య నగరాల్లో ధరలు కొంచెం అధికంగా ఉన్నాయి. 24 క్యారెట్ల బంగారం ధర గ్రాముకు రూ. 9,850 పలుకుతుండగా, 22 క్యారెట్ల గ్రాము ధర రూ. 9,030 వద్ద కొనసాగుతోంది. అహ్మదాబాద్, సూరత్ ఈ నగరాల్లో 24 క్యారెట్ల ధర గ్రాముకు రూ. 9,840, 22 క్యారెట్ల ధర రూ. 9,020 వద్ద ఉంది.దేశంలోని వివిధ ప్రధాన నగరాల్లో బంగారం ధరల్లో స్వల్ప వ్యత్యాసాలు కనిపిస్తున్నాయి. స్థానిక పన్నులు, రవాణా ఛార్జీల వంటి అంశాలు ఈ వ్యత్యాసాలకు కారణంగా ఉంటాయి.

వెండి కూడా అదే దారిలో:

బంగారం బాటలోనే వెండి ధరలు కూడా పరుగులు పెడుతున్నాయి. పసిడితో పోటీ పడుతూ వెండి కూడా సామాన్యులకు భారంగా మారుతోంది. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో నేడు కిలో వెండి ధర రూ. 1,01,000 వద్ద ఉంది. నిన్నటి ధరలతో పోలిస్తే, కేజీ వెండిపై ఏకంగా వెయ్యి రూపాయలు పెరగడం గమనార్హం.

ఎందుకీ పెరుగుదల?

అంతర్జాతీయ మార్కెట్లలో ఒడిదుడుకులు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, డాలర్‌తో రూపాయి మారకం విలువ, ద్రవ్యోల్బణం, కేంద్ర బ్యాంకులు బంగారం నిల్వలను పెంచుకోవడం వంటి అనేక అంశాలు పసిడి ధరల పెరుగుదలకు కారణమవుతున్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. ఏదేమైనా, ప్రస్తుత ధరల మోతతో బంగారం కొనాలనుకునే మధ్యతరగతి ప్రజలు, ముఖ్యంగా శుభకార్యాల కోసం ఎదురుచూసేవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ ధరల పెరుగుదల ఎప్పుడు అదుపులోకి వస్తుందోనని ఆశగా ఎదురుచూస్తున్నారు.

# బీజేపీ ఎంపీల ఆరోపణలపై స్పందించిన కాబోయే సీజేఐ గవాయ్-రాష్ట్రపతి పాలనపై..!



న్యూఢిల్లీ : రాష్ట్రాల అసెంబ్లీలు పంపిన బిల్లుల పెండింగ్, వక్ఫ్ చట్టంపై దాఖలైన పిటిషన్ల విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులపై కేంద్రంలో బీజేపీ ఎంపీలు మండిపడుతున్నారు. ఉపరాష్ట్రపతి జగ్ దీప్ ధన్ కర్ తో పాటు బీజేపీ ఎంపీ నిశికాంత్ దూబే తాజాగా ఈ విషయంలో సుప్రీంకోర్టును టార్గెట్ చేస్తూ విమర్శలు గుప్పించారు. దీనిపై విపక్షాలు కూడా మండిపడ్డాయి. ఇవాళ ఇదే అంశంపై సుప్రీంకోర్టు కాబోయే ఛీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్ స్పందించారు.బీజేపీ నేతలు న్యాయవ్యవస్థను లక్ష్యంగా చేసుకుని చేస్తున్న విమర్శలపై జస్టిస్ బీఆర్ గవాయ్ స్పందించారు. వక్ఫ్ చట్టాన్ని వ్యతిరేకిస్తూ బెంగాల్లో చోటు చేసుకుంటున్న హింసపై దాఖలైన పిటిషన్లపై జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ ఆగస్టిన్ జార్జ్ మాసిహ్ తో కూడిన బెంచ్ విచారణ జరుపుతోంది.ఈ సందర్భంగా పిటిషనర్లు బెంగాల్లో రాష్ట్రపతి పాలన విధించి కఠిన చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టును కోరారు. దీనిపై స్పందించిన గవాయ్.. మీరు రాష్ట్రపతికి రిట్ ఆఫ్ మాండమస్ (తగిన చర్యలు తీసుకోమని ఆదేశించడం) జారీ చేయాలని కోరుతున్నారా అని ప్రశ్నించారు.ఇప్పటికే తాము(న్యాయవ్య వస్థ) కార్యనిర్వాహక వ్యవస్థలోకి చొరబడుతున్న విమర్శలు ఎదుర్కొంటున్నట్లు జస్టిస్ బీఆర్ గవాయ్ తెలిపారు. వచ్చే నెలలో సుప్రీంకోర్టు తదుపరి ఛీఫ్ జస్టిస్ గా బాధ్యతలు చేపట్టబోతున్న జస్టిస్ బీఆర్ గవాయ్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఆయన వక్ఫ్ చట్టంపై ప్రస్తుతం సుప్రీంకోర్టులో జరుగుతున్న విచారణను ఛీఫ్ జస్టిస్ హోదాలో కొనసాగించబో తున్నారు.తాజాగా తమిళనాడు అసెంబ్లీ పంపిన బిల్లుల్ని రాష్ట్రపతి వద్ద పెండింగ్ లో పెట్టిన గవర్నర్ బీఎన్ రవిపై ఆగ్రహం వ్యక్తం చేసిన సుప్రీంకోర్టు..ఆ 10 బిల్లులూ ఆటోమేటిగ్గా ఆమోదం పొందినట్లేనని తీర్పు ఇచ్చింది. దీనిపై స్పందించిన ఉపరాష్ట్రపతి సుప్రీంకోర్టు సూపర్ పార్లమెంట్ లా వ్యవహరిస్తోందన్నారు. మరోవైపు వక్ఫ్ చట్టం విషయంలో పురాతన ముస్లింల కట్టడాలకు పత్రాలు ఎక్కడి నుంచి వస్తాయంటూ సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. దీనిపై స్పందించిన బీజేపీ ఎంపీ నిశికాంత్ దూబే.. సుప్రీంకోర్టే చట్టాలు చేసేస్తే.. ఇక పార్లమెంట్ మూసుకోవాలని వ్యాఖ్యానించారు. వీరిద్దరి వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. అయితే బీజేపీ వీటికి దూరంగా ఉంది.

# పట్టాలెక్కుతున్న తొలి హైడ్రోజన్ రైలు - ముహూర్తం, రూట్, ప్రత్యేకతలు..!



అమరావతి: తొలి హైడ్రోజన్ రైలు పట్టాలెక్కనుంది. ఇందుకు ముమూర్తం ఖరారైంది. ఇప్పటివరకు డీజిల్, విద్యుత్ రైళ్లు నడుస్తుండగా.. హైడ్రోజన్‌తో నడిచే తొలి రైలు అందుబాటులోకి రాబోతోంది. దానిలో భాగంగా.. దేశంలోనే తొలి హైడ్రోజన్ రైళ్లను ప్రారంభించేందుకు రైల్వేశాఖ సన్నాహాలు చేస్తోంది. రైలు జూలై నుంచి హరియాణాలోని జీంద్ జిల్లాలో పరుగులు తీయనుంది. జీంద్ నుంచి సోనిపత్ మధ్య నడవనుంది. ఈ రైలుకు ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయి. ఈ రైలు ప్రారంభం అయిన తరువాత దశల వారీగా విస్తరణ చేసేలా ప్రణాళికలు సిద్దం చేస్తున్నారు.

**రూ 80 కోట్ల ఖర్చు :** భారతీయ రైల్వేశాఖ సరికొత్త రైళ్లను ప్రవేశపెడుతోంది. హైడ్రోజన్‌తో నడిచే తొలి రైలు అందుబాటులోకి రాబోతోంది. రీసెర్చ్, డిజైన్, స్టాండర్డ్ సంస్థ తొలి హైడ్రోజన్ శక్తితో నడిచే రైలు డిజైన్‌ను రూపొందించింది. ఈ రైలు గరిష్ఠంగా గంటకు 110 నుంచి 140 కిలోమీటర్ల వేగంతో నడుస్తుంది. హైడ్రోజన్ ఫర్ హెరిటేజ్ ఇన్నోవేషన్ కింద హైడ్రోజన్ పవర్‌తో నడిచే 35 రైళ్లను నడపాలని రైల్వే భావిస్తోంది. ప్రతి రైలుకు దాదాపు 80 కోట్లు ఖర్చు అవుతోంది. గ్రౌండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కోసం అదనంగా 70కోట్ల వరకు ఖర్చవుతుందని అంచనా వేస్తోంది. హెరిటేజ్, హిల్‌స్టేషన్స్ రూట్స్‌లో ఈ రైళ్లను నడపేందుకు ప్రణాళికలు రచిస్తోంది.

**తుది దశకు పనులు** : హైడ్రోజన్‌తో నడిచే రైలు నిర్మాణ పనులు చెన్నైలో జరుగుతున్నాయని అధికారులు తెలిపారు. ఆ పనులు చివరి దశలో ఉన్నాయని చెప్పారు. ఇక్కడ హైడ్రోజన్ ప్లాంట్ నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని, భద్రత కోసం పూర్తి ఏర్పాట్లు జరుగుతున్నాయని అన్నారు. చెన్నైలో తయా రు చేస్తున్న రైలును జీంద్?కు తీసుకువచ్చాక ట్రయల్ రన్ జరుగుతుందని తెలిపారు. జీంద్, సోనిపత్ మధ్య సజావుగా ప్రయాణం ప్రారంభమవుతుందని చెప్పుకొచ్చారు. అయితే హైడ్రోజన్ ప్లాంట్ నిర్మాణం రెండు నెలల్లో పూర్తవుతుంది. ఉత్తర రైల్వే జనరల్ మేనే జర్ అశోక్ వర్మ ఆదివారం హైడ్రోజన్ ప్లాంట్‌ను పరిశీలించారు.

**విస్తరణ ప్రణాళికలు** : జీంద్‌లోని వాషింగ్ లైన్‌ను ప్రస్తుతం 17 కోచ్‌ల సామర్థ్యంతో ఉండగా, దాన్ని 23 కోచ్‌లకు విస్తరించాలని రైల్వే అధికారులు నిర్ణయించారు. దీనిపై ఆయన అధికారులు కసరత్తు కొనసాగిస్తు న్నారు. ఆరు కోచ్?ల విస్తరణకు పనులు ప్రారస్తున్నారు చెప్పారు. కొత్త రైల్వే జంక్షన్ పునరుద్ధరణ పనులు ఆగస్టు-సెప్టెంబర్ నాటికి కానున్నాయి. హెరిటేజ్, హిల్‌స్టేషన్స్ రూట్స్‌లో ఈ రైళ్లను నడపేందుకు ప్రణాళికలు రచిస్తోంది. 40 వేల లీటర్ల నీటిని ఈ హైడ్రోజన్ రైలు ఉపయోగించు కోనుంది. ఒకసారి ట్యాంక్ నింపితే వెయ్యి కిలోమీటర్ల వరకు ప్రయాణిస్తుందని అధికారులు వెల్ లడించారు. కాగా, తొలిసారి హైడ్రోజన్‌తో నడిచే రైలు అందు బాటులోకి రానుండటంతో అందరిలోనూ ఆసక్తి కనిపిస్తోంది.

# Mass Shooting at Florida State University



A distressing event has unfolded at Florida State University, where a mass shooting incident was reported. The assailant unleashed a barrage of at least 30 rounds in the student union area, causing immediate chaos and fear among those present. This alarming situation led to at least four individuals being rushed to the hospital for treatment, with the nature of their injuries still under evaluation. The assurance that they are receiving medical attention brings a slight relief amidst the turmoil.The swift response from law enforcement was evident as the mass shooter was apprehended by the police and FBI, who arrived at the scene promptly after the incident was reported. Their quick action prevented further harm and brought a semblance of control to the panic-stricken environment. During this chaotic event, numerous students were seen fleeing the campus, a reaction captured in several videos circulating that highlight the fear and confusion experienced by those involved.As the story continues to develop, the full extent of the casualties remains uncertain, with updates expected to provide a clearer picture of the aftermath. This incident adds to a growing list of mass shootings in public places across the United States, raising concerns about safety and security in educational institutions. The impact on the university community is significant, with students, faculty, and families awaiting more information and hoping for the recovery of those injured.It's important to note that there has been no information released regarding the nationality of the injured students, including whether any of them are Indian nationals. As details emerge, the focus remains on the well-being of those affected and the steps being taken to address this violent act.In conclusion, the shooting at Florida State University has left a mark of violence on an institution designed for learning and growth. The community now looks towards healing and answers, as authorities work to understand the motives behind this act and ensure the safety of all students and staff.

# Visa Slots Vanished: Indian Students In Roadblock



The prevailing situation in the United States of America for the students from the Indian community is already pathetic to say the least. There are a lot of scrutinise that are being done with visa renewal and on top of that several strict measures are being enforced to cut down new issuance of visas.In this context, something strange unexpected has happened. Overnight, several hundreds of visas slots got vanished on the United States portal, and this has become a topic of concern for the Indian student community.Thousands of Indian students are facing uncertainty as U.S. student visa interview slots have suddenly disappeared across major Indian cities, especially Ahmedabad.Until mid-March 2025, students were able to book interviews for April, but no new slots have opened for May. This has left many students, who already received admission letters and I-20 forms from U.S. universities, in limbo.The situation contrasts sharply with the smooth visa process for the January 2025 intake. Experts believe the sudden slot unavailability may be linked to recent crackdowns by the U.S. embassy in India. Visa consultants say they haven't seen such widespread unavailability before, causing concern among aspiring students.Hyderabad has also witnessed a similar issue, with over 10,000 F-1 visa slots getting booked within just five minutes of release. This overwhelming demand is making it nearly impossible for many students to secure appointments in time for the upcoming academic session.

# TCS Comes Under U.S. Radar: Why And How?

The United States administration is going particularly hard against immigration policies and also the equal employment regulations that are in effect in the country. This restriction has now landed Indian software giant TCS in trouble with the United States equal employment department, and here is a detailed look into this story.Tata Consultancy Services (TCS), India's largest IT services company, is currently under investigation by the U.S. Equal Employment Opportunity Commission for alleged discriminatory employment practices.The inquiry stems from over two dozen complaints filed since late 2023, accusing TCS of unfairly laying off American workers while primarily non-South Asians aged over 40 while retaining younger Indian employees on H-1B visas.Former employees claim they were replaced by less experienced and lower-paid Indian workers, and some allege they were blocked from internal job opportunities within the company. These accusations have raised serious concerns about the potential misuse of the H-1B visa program and discrimination based on age and nationality.TCS has strongly denied all allegations, calling them "meritless and misleading," and reaffirmed its commitment to fair employment practices in the U.S. The controversy has sparked political attention as well. U.S. Representative Seth Moulton has urged a formal probe,




and similar complaints have emerged in the UK, adding international pressure.If the United States government finds any malal practises with regard to partial and favoured imposition of employment opportunities, the TCS could find itself in huge trouble. For now, only an investigation has been proved, and the facts regarding the case are being established.

# Cricketer's Daughter Received Nude Pics!



Bangar, daughter of former Indian cricketer and coach Sanjay Bangar, has opened up about her difficult experiences after transitioning from boy to girl. In a recent interview, Anaya revealed that she faced inappropriate behavior from certain individuals in the cricketing circle, including unsolicited messages and disrespectful advances.She stated a disturbing moment when a veteran cricketer made an inappropriate proposition, which left her feeling uncomfortable and unsafe. Formerly known as Aryan, Anaya transitioned to live authentically as a woman, undergoing hormone therapy and gender-affirming surgery.Despite her love for cricket, she also highlighted the systemic barriers that prevent transgender women from competing at the highest levels.Shockingly, the young lady revealed that she had received nude pictures of male cricketers on her social media handles. She made this bold statement while interacting with the media about toxic masculinity.This revelation from the young lady is now going viral on social media, and it is leading to multiple debates about the need for filtering of content at least for women. But again, this is the kind of world that is in transition and not much can be done about it, sadly.

There is this toxic culture on social media, which is very preposterous and abusive towards women. Shockingly enough, the daughter of former team, India cricketer Sanjay Bangar also had to receive such toxic masculinity posts on social networks.Anaya

# Betting App In Name Of Lord Govinda, Lokesh Reacts



It is already known that there is a widespread outrage against this betting culture and illegal batting applications. These betting applications and platforms are ruining the lives of many people by pushing them into extreme losses. We are hearing several cases of suicides in this connection.The matter has now reached such a pinnacle point that these platforms are using god's names to push their promotions. There is one such application in the name of Lord Govinda. This is a direct implication of the beloved Lord Balaji of Tirumala.In this context, a social media influencer wrote to Andhra Pradesh, IT Minister Lokesh "To Honorable Minister Nara Lokesh and Deputy CM Pawan Kalyan, I request you to take appropriate steps to protect innocent youth from this, as the betting app Govinda, named after the sacred Lord Venkateswara, is being run by film stars Tamannaah and many other celebrities on Telegram, Instagram, Facebook and websites for several years."This statement drew a quick reaction from the Andhra Pradesh city minister, as he said certain measures are being taken to comprehensively and legally eradicate this issue forever."Betting apps are destroying lives. I get to hear hundreds of heart-wrenching stories about youngsters being pushed into despair because of their addiction to gambling. This has to stop. The long-term solution is continuous awareness and acting tough on betting apps. We are working on a comprehensive anti-betting policy that will set an example for the entire country. All legal routes will be explored to put an end to this menace" Lokesh tweeted.These applications need to be eradicated at the earliest, and there must be certain legal barriers to safeguard the public from such antisocial activities.

# Traveling To US: Be Ready to Have Your Phones Checked!



In the recent years, the abroad travel culture has increased a lot in India and particularly so in the Telugu state as well. Every month, we are witnessing thousands of students who are leaving to the United States from Andhra Pradesh and Telangana.While the majority of them are for study purposes and better employment opportunities, there is a substantial amount of population that is travelling on tourist Visa as well.The latest news is that the United States customs officials have the authority to search the digital footprint of our mobile phones and laptops and other electronic gadgets upon arrival in the United States.Customs officers, especially in countries like the U.S., have the legal authority to search travelers' electronic devices such as phones, laptops, and tablets without a warrant. These searches can be conducted at international airports and border crossings to prevent illegal activities like smuggling or terrorism. Officers may inspect data, photos, emails, and even cloud storage if accessed during inspection. While some privacy concerns exist, courts have generally upheld these powers under border security laws. Importantly, it must be noted that the traveller must fully cooperate for the digital investigation that is done by the customs officer, and there are no two ways about it.This is one of the crucial pointers that must be noted for international travellers in order to facilitate their commute.

# GST on UPI transactions? Centre Issues Clarity!

For the last couple of weeks, there have been several discussions about the kind of outages that are being observed in the UPI transactions. This has now started to reach new heights amidst discussions about the kind of GST impositions that could be made on this front.There have been theories about the central government contemplating the idea of imposing additional GST on UPI transactions above 2000 rupees. This was the news that was in circulation all along and there was anxiety on this factor for a while.“The claims that the Governm ent is considering levying Goods and Services Tax (GST) on UPI transactions over Rs 2,000 are completely false, misleading, and without any basis. Currently, there is no such proposal before the Government” the statement from the Ministry of Finance read.“Many brainless people are spreading misinformation and fake news that the Government will charge 18% GST on UPI transactions above Rs . 2000. This is fake news. Sadly, there is no agency at the central level that can take legal action against such fake news, which creates an unrest-like situation with such fake news.” A leading national media personnel said about the same.To support and sustain the growth of UPI, an Incentive




Scheme has been operational from FY 2021-22. This scheme specifically targets low-value UPI (P2M) transactions, benefiting small merchants by alleviating transaction costs and promoting wider participation and innovation in digital payments.

# Huge News: Indian Student Wins Case Against Trump Visa Crackdown!




It is already known that the President of United States, Donald Trump has been going particularly hard against the International student community. He has largely tighten the visa restrictions and also the revenue streams of the students in the United States.In this context, an Indian student has somehow managed to win a court case against the visa restrictions that are being imposed by the Donald Trump administration.A recent court victory has brought attention to the U.S. government's tightening of student visa policies, particularly impacting Indian students.Krish Lal Isserda sani, a 21-year-old Indian engineering student at the University of Wisconsin-Madison, was at the center of the case after his F-1 visa was abruptly revoked without notice or any criminal charges.A federal judge intervened, temporarily halting his deportation and preventing the Department of Homeland Security from canceling his visa or detaining him.This case highlights growing concerns about due process in visa revocations, especially as the U.S. government has reportedly revoked over 4,700 SEVIS records since January 2025 with nearly half involving Indian nationals.The reasons for these actions range from minor offenses like traffic violations to participation in peaceful campus protests. Legal experts and student advocacy groups argue that these measures are often sudden, lack transparency, and give students no chance to respond or appeal. As legal pushback intensifies, the situation has sparked debate around immigration fairness and the need for clearer, more just policies for international students in the U.S.But the issue here is that such pushback's are only going to frustrate Trump further and instate him to take harder measures. This could have a lot of consequences in the due course.

# Airfares from India to US Drop Ahead of Summer Travel Boom



In a notable shift in travel trends, airfare from India to the United States has seen a significant decrease, making international travel more accessible than in recent years. Specifically, for trips planned in May 2025, travelers from Mumbai to the US can find one-way tickets for as low as ?37,000, and round-trip fares beginning at ?76,000. This reduction is part of a larger trend observed during the April to June 2025 quarter, where travel platforms have reported an average fare decrease of 5-8% compared to the same period in 2024. This change comes as a welcome development for Indian families looking to travel during the summer holiday season, a time when demand for long-haul destinations like the US traditionally peaks.

**Enhanced Airline Strategies and Connectivity**

The affordability of flights from India to major US cities, including New York, San Francisco, and Los Angeles, is largely attributed to improved airline seat availability and the introduction of revised routing strategies by airlines. These strategic changes have facilitated a smoother travel experience through key transit hubs, enriching global connectivity. As a result, travelers have witnessed a notable price drop in tickets, with fares to cities such as Boston, Orlando, and Michigan decreasing to around ?1.35 lakh from the previous year's range of ?1.40–1.45 lakh.

**Travel Insights and Opportunities**

For those with flexible travel dates, the opportunity to secure even more economical fares exists, particularly for flights that include layovers in Middle Eastern hubs or routes through Delhi or London with a transit time of less than four hours, priced around ?85,000. This pricing flexibility and the availability of smoother travel options are a reflection of evolving global airline strategies and the enhanced connectivity of transit hubs, providing passengers with more cost-effective and convenient travel routes.India's position as a high-demand market for US-bound travel is reinforced by its large immigrant population and the increasing number of Indian students attending American universities. Despite historical challenges such as limited direct connectivity and longer flight durations due to airspace restrictions, the recent fare reductions mark a significant shift in the landscape of international travel for Indian passengers.An airline official highlighted past challenges, noting, "In recent years, US-bound fares remained high year-round. Even after India resumed international flights in March 2022 post-pandemic, the ongoing Russia-Ukraine conflict forced carriers to avoid Russian airspace, resulting in longer routes. This, coupled with US carriers scaling back direct flights from Indian metros, kept fares elevated." Thankfully, the situation has begun to improve, with some direct flights resuming, although nonstop options are still limited.

**Looking Ahead**

The current dip in airfares is anticipated to persist in the short term, providing a sigh of relief for those traveling to the US for education, tourism, or family visits. Indiver Rastogi, President and Group Head, Global Business Travel, Thomas Cook (India) and SOTC Travel, encapsulated the sentiment, stating, "Summer is peak holiday season for Indian families, with schools shut and many opting for long-haul trips to destinations like the US. This year, we've observed a 5–8% drop in fares from Delhi and Mumbai to major US cities during April to June." Consequently, this period marks an opportune moment for travelers to take advantage of the lower prices, whether for leisure or academic purposes.In conclusion, the recent drop in airfares from major Indian cities to the US is a significant development in international travel, offering more Indians the opportunity to explore, study, or reconnect with family in the United States. With the trend of decreasing prices expected to continue, potential travelers are encouraged to seize this moment to plan their long-awaited trips, benefiting from the improved affordability and connectivity that now characterizes the journey between India and the US.










# రోహిత్ ఫామ్‌లోకి వస్తే ఇట్టా ఉంటది: హార్దిక్ పాండ్యా



రోహిత్ శర్మ ఫామ్‌లోకి వస్తే ఇలాంటి విజయాలే దక్కుతాయని ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా తెలిపాడు. అందుకే తాము రోహిత్ ఫామ్ గురించి ఆందోళన చెందలేదన్నాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా చెన్నై సూపర్ కింగ్స్‌తో ఆదివారం ముంబై వేదికగా జరిగిన మ్యాచ్‌లో రోహిత్ శర్మ(45 బంతుల్లో 4 ఫోర్లు, 6 సిక్స్‌లతో 76 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీతో చెలరేగాడు. దాంతో ఈ మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ 9 వికెట్ల తేడాతో సీఎస్‌కేను చిత్తు చేసింది. ఈ మ్యాచ్ అనంతరం తమ విజయంపై స్పందించిన హార్దిక్ పాండ్యా ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. రోహిత్ శర్మ ఫామ్‌లోకి వస్తే ప్రత్యర్థులకు దబిడి దిబిడేనని చెప్పాడు.

**నో టెన్షన్.. :** 'మేం ఆడుతున్న విధానం ఇది. ఈ మ్యాచ్ హైస్కోరింగ్ గేమ్ అవుతుందని మాకు తెలుసు. రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్ బ్యాటింగ్ చేసిన విధానం.. బయట ఉన్న మాకు ఉపశమనం కలిగించింది. రోహిత్ శర్మ ఫామ్ గురించి ఎలాంటి ఆందోళన అవసరం లేదు. అతను ఇలా ఆడుతాడని, హిట్ మ్యాన్ ఇలా చెలరేగితే ప్రత్యర్థి టీమ్ తేలిపోతుందని మాకు తెలుసు. అతనికి సూర్యకుమార్ యాదవ్ అండగా నిలిచాడు. వీరి భాగస్వామ్యం మా విజయాన్ని ఖాయం చేసింది.

**మా గేమ్ ప్లాన్ ఇదే.. :** మేం మా బేసిక్స్‌కు కట్టుబడి, సింపుల్ క్రికెట్ ఆడుతున్నాం. మా ప్రణాళికలను సమర్థవంతంగా అమలు చేస్తున్నాం. సీఎస్‌కే ఈ గేమ్‌లో వెనుకబడి ఉందని, ఉత్కంఠగా మార్చే ప్రయత్నం చేస్తుందని మాకు తెలుసు. మా ఫాస్ట్ బౌలర్లు ధారళంగా పరుగులిచ్చారు. కానీ ఈ వికెట్‌పై 175-180 స్కోర్ చాలా తక్కువ. గత మ్యాచ్‌ల్లోనూ మేం మెరుగైన ప్రదర్శన చేశాం. కానీ మ్యాచ్‌లను ముగించే విషయంలో ఒకటి, రెండు బంతులు మాకు నష్టం చేశాయి. ఈ ఓటముల నుంచి త్వరగానే తేరుకొని విజయాల బాట పట్టాం.'అని హార్దిక్ పాండ్యా చెప్పుకొచ్చాడు. వరుసగా మూడు విజయాలు సాధించిన ముంబై ఇండియన్స్.. ప్లే ఆఫ్స్ రేసుకు దూసుకొచ్చింది. చివరి 6 మ్యాచ్‌ల్లో 4 గెలిస్తే ముంబై ప్లే ఆఫ్స్ బెర్త్ ఖాయం కానుంది.

**చెలరేగిన రోహిత్, సూరీడు.. :** ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సీఎస్‌కే నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 176 పరుగులే చేసింది. రవీంద్ర జడేజా(35 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 53 నాటౌట్), శివమ్ దూబే(32 బంతుల్లో 2 ఫోర్లు, 4 సిక్స్‌లతో 50) హాఫ్ సెంచరీలతో రాణించారు. ముంబై బౌలర్లలో జస్‌ప్రీత్ బుమ్రా(2/25) రెండు వికెట్లు తీయగా.. దీపక్ చాహర్, అశ్వని కుమార్, మిచెల్ సాంట్నర్ తలో వికెట్ తీసారు.అనంతరం ముంబై ఇండియన్స్ 15.4 ఓవర్లలోనే వికెట్ నష్టానికి 177 పరుగులు చేసి గెలుపొందింది. రోహిత్ శర్మ(45 బంతుల్లో 4 ఫోర్లు, 6 సిక్స్‌లతో 76 నాటౌట్), సూర్యకుమార్ యాదవ్(30 బంతుల్లో 6 ఫోర్లు, 5 సిక్స్‌లతో 68 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీలతో సత్తా చాటారు. సీఎస్‌కే బౌలర్లలో రవీంద్ర జడేజా ఒక్కడే ఒక వికెట్ తీసాడు.

# చరిత్ర సృష్టించిన రోహిత్ శర్మ.. వరల్డ్ రికార్డ్!

ముంబై ఇండియన్స్ స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ చరిత్ర సృష్టించాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో వరుస వైఫల్యాలకు చెక్ పెడుతూ.. విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగిన రోహిత్ శర్మ రికార్డుల మోత మోగించాడు. టీ20 క్రికెట్‌లో భారత గడ్డపై అత్యధిక సిక్స్‌లు బాదిన తొలి ప్లేయర్‌గా హిట్‌మ్యాన్ అరుదైన ఘనతను సొంతం చేసుకున్నాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా చెన్నై సూపర్ కింగ్స్‌తో ఆదివారం ముంబై వేదికగా జరిగిన మ్యాచ్‌లో రోహిత్ శర్మ(45 బంతుల్లో 4 ఫోర్లు, 6 సిక్స్‌లతో 76 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీతో చెలరేగాడు. దాంతో ఈ మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ 9 వికెట్ల తేడాతో సీఎస్‌కేను చిత్తు చేసింది.ముంబై విజయంలో కీలక పాత్ర పోషించిన రోహిత్ శర్మకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్ అందుకుంది. దాంతో ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్ గెలుచుకున్న ఆటగాడిగానూ రోహిత్ రికార్డ్ సాధించాడు. చెన్నై సూపర్ కింగ్స్‌పై అత్యధిక సార్లు 50 ప్లస్ రన్స్ చేసిన ఆటగాడిగానూ హిట్ మ్యాన్ నిలిచాడు.తాజా మ్యాచ్‌లో 6 సిక్స్‌లు బాదిన రోహిత్ శర్మ.. యూనివర్సల్ బాస్, వెస్టిండీస్ విధ్వంసకర బ్యాటర్ క్రిస్ గేల్ పేరిట ఉన్న అరుదైన ఘనతను అధిగమించాడు. టీ20 క్రికెట్‌లో ఒకే దేశంలో అత్యధిక సిక్స్‌లు నమోదు చేసిన బ్యాటర్‌గా క్రిస్ గేల్ పేరిట ఉన్న రికార్డ్‌ను రోహిత్ తాజా ఇన్నింగ్స్‌తో బ్రేక్ చేశాడు.వెస్టిండీస్ గడ్డపై క్రిస్ గేల్ 357 సిక్స్‌లు కొట్టగా.. రోహిత్ శర్మ భారత గడ్డపై 361 సిక్స్‌లు నమోదు చేశాడు. ఈ జాబితాలో విరాట్ కోహ్లీ (భారత గడ్డపై 325 సిక్స్‌లు), మహేంద్ర సింగ్ ధోనీ(భారత గడ్డపై 286 సిక్స్‌లు), కీరన్ పోలార్డ్ (వెస్టిండీస్‌పై 276 సిక్స్‌లు), సంజూ శాంసన్(భారత్‌లో 274 సిక్స్‌లు), నికోలస్ పూరన్(వెస్టిండీస్‌లో 271 సిక్స్‌లు) తర్వాతి స్థానాల్లో ఉన్నారు.

# అతని ప్రవర్తనతో చాలా భయపడ్డా!



ప్రతీ ఇండస్ట్రీలో హీరోయిన్లకు కొన్ని నియమాలుంటాయని, అవి అన్ని చోట్లా ఒకేలా ఉండవని ప్రముఖ నటి మాళవికా మోహనన్ తెలిపింది. సౌత్ లో కనిపించాలంటే హీరోయిన్ మరీ సన్నగా ఉండకూడదని, అలా ఉంటే తప్పని శరీరాకృతి విషయంలో తాను ఎన్నో ఛాలెంజెస్ ఎదుర్కొన్నట్టు మాళవికా తెలిపింది. ఒకప్పుడు తనపై ఎన్నో విమర్శలు వచ్చాయని మాళవిక వెల్లడించింది.గతంలో తనపై వచ్చిన విమర్శలు తనను ఎంతగానో బాధించాయని చెప్తూ తనకు ఎదురైన ఓ చేదు అనుభవాన్ని మాళవిక బయటపెట్టింది. ఒకరోజు రాత్రి తాను ఫ్రెండ్స్ తో కలిసి ముంబైలోని లోకల్ ట్రైన్ లో జర్నీ చేశానని, ఆ జర్నీ టైమ్ లో తనని ఒకతని ప్రవర్తన చాలా భయపెట్టిందని మాళవికా మోహనన్ తెలిపింది.జర్నీ చేస్తున్న టైమ్ లో ఆ కంపార్ట్‌మెంట్‌లో తను, తన స్నేహితులు తప్ప ఎవరూ లేరని, ఆ టైమ్ లో ఒకతను తమ కంపార్ట్‌మెంట్ లోకి వచ్చేందుకు ట్రై చేశాడని, అక్కడున్న గ్లాస్ డోర్ నుంచి తొంగిచూస్తూ ముద్దిస్తావా అని సైగలు చేశాడని, అతని ప్రవర్తన తనను, తన ఫ్రెండ్స్ ను భయపడేలా చేసిందని, ఆ టైమ్ లో అసలేం చేయాలో అర్థం కాలేదని మాళవిక వెల్లడించింది.అలా భయపడుతూ ఉండగా ట్రైన్ మరో స్టేషన్ కు వచ్చిందని, అక్కడ తమ కంపార్ట్‌మెంట్ లోకి మరికొంత మంది వచ్చాక తమ భయం మొత్తం పోయిందని మాళవిక తెలిపింది. ఇక హీరోయిన్ లుక్స్ విషయంలో కూడా మాళవిక మాట్లాడింది. కొంచెం బరువు పెరిగి నార్త్ లో సినిమా చేయాలనుకుంటే అక్కడ ఛాన్సులు రావని, నార్త్ సినిమా కోసం కొంచెం సన్నబడి తిరిగి సౌత్ కు వస్తే ఇక్కడ బొద్దుగా ఉంటేనే బావుంటావంటారని మాళవిక తనకు ఎదురైన అనుభవాలను చెప్పుకొచ్చింది.దీంతో ఇండస్ట్రీలోకి వచ్చిన కొత్తల్లో కన్ఫ్యూజ్ అయ్యానని, తర్వాత మెల్లిగా సిట్యుయేషన్స్ అర్థమయ్యాయని ఏదేమైనా ఫిట్‌గా, హెల్తీగా ఉండాలని డిసైడ్ అయినట్టు అమ్మడు తెలిపింది. తన కెరీర్ స్టార్టింగ్ లో సన్నగా ఉన్నానని ఎంతోమంది ట్రోల్ చేశారని, ఆ తర్వాత కొంచెం లావు అయ్యేసరిగా అప్పుడు కూడా తనను విమర్శించారని చెప్పిన మాళవిక దక్షిణాది హీరోయిన్లు ఎక్కువగా బొడ్డు మీదనే ఫోకస్ చేస్తారని, సోషల్ మీడియాలో కూడా బొడ్డు కనిపించేలా దిగిన ఫోటోలనే షేర్ చేస్తారని సంచలన వ్యాఖ్యలు చేసింది మాళవిక.

# ఈ సారైనా ఆ ముగ్గురు నిలదొక్కుకుంటారా?



నితిన్ ఎన్నో ఆశలు పెట్టుకుని చేసిన రాబిన్‌హుడ్ సినిమా అతన్ని బాగా డిజప్పాయింట్ చేసింది. దీంతో ఇప్పుడు నితిన్ తన ఆశలన్నింటినీ తమ్ముడు సినిమాపై పెట్టుకున్నాడు. వేణు శ్రీరామ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా ఎప్పుడో రిలీజవాల్సింది కానీ ఇప్పటికే పలు వాయిదాలు పడుతూ లేటవుతూ వచ్చింది. ఇప్పుడు ఈ సినిమా కొత్త రిలీజ్ డేట్ ను ఫిక్స్ చేసుకున్నట్టు తెలుస్తోంది.జులై 4న తమ్ముడు సినిమా ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి నిర్మాత దిల్ రాజు సన్నాహాలు చేస్తున్నట్టు సమాచారం. ఇంకా దీనిపై అఫీషియల్ అనౌన్స్‌మెంట్ రాలేదు కానీ త్వరలోనే దీనికి ప్రకటన వచ్చే ఛాన్సుంది. కెరీర్ లో వరుసగా డిజాస్టర్లు అందుకుంటున్న నితిన్ కు ఇప్పుడు అర్జెంటుగా ఓ హిట్ అవసరం చాలా ఉంది. అందుకే నితిన్ తమ్ముడు సినిమాపై ఆశలు పెట్టుకున్నాడు.ఇంకా చెప్పాలంటే తమ్ముడు సినిమా నితిన్ కు డూ ఆర్ డై లాంటిది. ఈ సినిమాతో ఎలాగైనా నితిన్ హిట్ కొట్టాల్సిన పరిస్థితి. అప్పుడే తన మార్కెట్ కొంచెం కుదుటపడుతుంది. జులై వరకు టైముంది కాబట్టి సినిమాను బాగా ప్రమోట్ చేసి ఆడియన్స్ లోకి తీసుకెళ్లి పాజిటివ్ బజ్ తీసుకురాగలిగితే అది ఓపెనింగ్స్ కు ఉపయోగపడే ఛాన్సుంది. రాబిన్‌హుడ్ రిలీజ్ చేసిన వెంటనే రిలీజ్ చేస్తే ఈ ఎఫెక్ట్ తమ్ముడు ఓపెనింగ్స్ మీద పడే ఛాన్సుంది. అందుకే దిల్ రాజు తెలివిగా తమ్ముడుని జులైకి ప్లాన్ చేశాడు.అయితే నితిన్ లానే రవితేజ్, మెగాస్టార్ చిరంజీవి కూడా తమ గత సినిమాలతో బాక్సాఫీస్ వద్ద ఫ్లాపునే ఎదుర్కొన్నారు. నితిన్ లానే రవితేజ, చిరంజీవికి కూడా ఇప్పుడు కెరీర్లో అర్జెంటు గా హిట్టు కావాల్సిన పరిస్థితి. అయితే అనుకోకుండా వీరంతా ఇప్పుడు కేవలం వారం, రెండు వారాల గ్యాపులోనే ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు.జులై 4న తమ్ముడు సినిమా వస్తుండగా, రవితేజ హీరోగా తెరకెక్కుతున్న మాస్ జాతర సినిమా జులై 18న రిలీజ్ రానుంది. ఇక చిరంజీవి హీరోగా నటించిన సోషియో ఫాంటసీ మూవీ విశ్వంభర జులై 24న ప్రేక్షకుల ముందుకు రావడానికి రెడీ అవుతుంది. మరి ఈ సారైనా ఈ ముగ్గురూ అనుకున్న ఫలితాన్ని అందుకుని హిట్ కొట్టి తమ మార్కెట్ ను పెంచుకుంటారేమో చూడాలి.

# రెహమాన్ వరుస ప్రాజెక్ట్స్... ఏంటి విశేషం?

ఆస్కార్ అవార్డ్ గ్రహీత ఏఆర్ రెహమాన్ మరో సౌత్ సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఇప్పటికే తెలుగులో రామ్ చరణ్, బుచ్చి బాబు కాంబోలో రూపొందుతున్న 'పెద్ది' సినిమాకు రెహమాన్ సంగీతాన్ని అందిస్తున్న విషయం తెల్సిందే. బాలీవుడ్‌పై ఎక్కువ దృష్టి పెట్టి హిందీ సినిమాలను ఎక్కువగా చేసిన రెహమాన్ మధ్య మధ్యలో మాత్రమే సౌత్ ఇండియన్ సినిమాలు చేస్తూ ఉండేవారు. కానీ ఇప్పుడు సౌత్ ఇండియాలో వరుసగా సినిమాలు చేస్తున్నారు. రామ్ చరణ్ పెద్ది సినిమా షూటింగ్ దశలో ఉంది. ఆ సినిమా కోసం రెహమాన్ ఒక వైపు వర్క్ చేస్తున్నాడు. ఈ సమయంలోనే మరో సౌత్ ఇండియన్ సినిమాకు రెహమాన్ సంగీతాన్ని అందించేందుకు ఓకే చెప్పాడనే వార్తలు వస్తున్నాయి.రెహమాన్ ఈ మధ్య కాలంలో ఎక్కువ సినిమాలు చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. ఒకప్పటితో పోల్చితే రెహమాన్ రిలీజ్‌లు ముందు ముందు ఎక్కువగా ఉండబోతున్నాయి. తక్కువ సమయంలోనే ఎక్కువ సినిమాలు చేసే విధంగా రెహమాన్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం అందుతోంది. హిందీ సినిమాలు చేస్తూనే తెలుగు, తమిళ్ సినిమాలకు సంగీతాన్ని అందిస్తున్న రెహమాన్ ఇండియాలో అత్యధిక పారితోషికం అందుకుంటున్న సంగీత దర్శకుడిగా నిలిచాడు. దాదాపు రెండు దశాబ్దాలుగా బాలీవుడ్‌లో ఎక్కువ సినిమాలు చేస్తూ వస్తున్న రెహమాన్ పలు విదేశీ సినిమాలకు సైతం సంగీతాన్ని అందించిన దాఖలాలు ఉన్నాయి.తాజాగా ధనుష్ హీరోగా రూపొందుతున్న డి56 సినిమాకు గాను రెహమాన్ సంగీతాన్ని అందించేందుకు ఓకే చెప్పాడట. మారి సెల్వరాజ్ దర్శకత్వంలో వెల్స్ ఫిల్మ్ ఇంటర్నేషనల్ బ్యానర్‌లో రూపొందుతున్న ధనుష్ సినిమా కోసం ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. సాధారణంగా సెల్వరాజ్, ధనుష్ కాంబో మూవీ అంటే అభిమానుల్లో అంచనాలు భారీగా ఉంటాయి. గతంలో వీరి కాంబోలో వచ్చిన సినిమాలకు మంచి స్పందన దక్కడంతో పాటు, కమర్షియల్‌గా భారీ విజయాన్ని సొంతం చేసుకున్నాయి. అందుకే ఇప్పుడు డి56 సినిమాపై తమిళ్ ప్రేక్షకుల్లోనే కాకుండా పాన్ ఇండియా ప్రేక్షకుల్లో అంచనాలు ఆకాశాన్ని తాకేలా ఉన్నాయి. దానికి తోడు రెహమాన్ సంగీతం అందించబోతున్న నేపథ్యంలో డి56 హైప్ మరింత పెరిగింది.ధనుష్, రెహమాన్ కాంబోలో ఇప్పటి వరకు రాంఝానా, అంత్రంగి రే, మార్యన్, రాయన్ సినిమాలు వచ్చాయి. ప్రతి సినిమా మ్యూజికల్‌గా మంచి విజయాన్ని సొంతం చేసుకున్నాయి. అందుకే ఈ సినిమా కూడా మ్యూజికల్ హిట్ అయ్యే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయంటూ ధనుష్ ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు. గతంలో వచ్చిన సినిమాలకు ఏమాత్రం తగ్గకుండా మారి సెల్వరాజ్ సినిమాలను రూపొందించబోతున్నారట. ధనుష్ త్వరలో 'కుబేరా' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఆ తర్వాత స్వీయ దర్శకత్వంలో రూపొందుతున్న సినిమాను సైతం ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. వచ్చే ఏడాది మరో మూడు సినిమాలను ధనుష్ ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM